నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం 10 జనవరి 2023

మల్లన్న జాతరలో పాల్గొన్న చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో ప్రతీయేడు మల్లన్న, మల్లిఖార్జున భ్రమరాంబ జాతరను వైభవంగా నిర్వహిస్తున్నారు. కాగా ఈయేడు జరుగుతున్న జాతర మహోత్సవంలో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింత ప్రభాకర్ చింత ప్రభాకర్ సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదారాబాద్‌తో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చి మల్లికార్జున భ్రమరాంబ ఆలయంలో మొక్కులు తీర్చుకుంటున్నారన్నారు. ప్రజలందరూ సుఖ శాంతులతో ఉండాలని మల్లన్నను కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్, మల్లేశం, ఆంజనేయులు, మధుసూదన్ రెడ్డి, విఠల్, మల్లగౌడ్ పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

ట్యాంకర్‌లతో సరఫరా చేసిన నీటి బిల్లును మంజూరు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసిన మంచినీటికి సంబంధించిన బిల్లులను మంజూరు చేయాలని పలువురు అదనపు కలెక్టర్ రాజర్షి షాకు సోమవారం విజ్ఞప్తి చేశారు. జహీరాబాద్ నియోజకవర్గంలో నీటి ఎద్దడి ఉన్న గ్రామాల్లో 2019-2020 వార్షిక సంవత్సరంలో ప్రజలకు తాగు నీటి కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశామన్నారు. అయితే మూడేండ్లైనా ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల అవసరాల నిమిత్తం ప్రభుత్వ అధికారుల ఆదేశాలతో వడ్డీకి డబ్బులు తీసుకొచ్చి నీటి సరఫరా చేసి అప్పులపాలయ్యామని వాపోయారు. పెండింగ్లో ఉన్న బిల్లులను తక్షణమే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, నారాయణ, అశోక్ రెడ్డి, గోపాల్, లక్ష్మణ్, ఆనంద్, రాజేందర్‌సింగ్, జైపాల్, మైపాల్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలసిన సేవారత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్య



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ నూతన తహసీల్దార్‌గా భాగ్యరేఖ ఇటీవల బాధ్యతలు చేపట్టారు. సోమవారం బీఆర్ఎస్ బీసీ సెల్ మర్కుక్ మండలాధ్యక్షులు, సేవారత్న అవార్డు గ్రహీత మేకల కనకయ్య ముదిరాజ్ మర్యాద పూర్వకంగా ఆమెను కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మొర్సు కర్ణాకర్ రెడ్డి ,తదితరులున్నారు.

ఆదర్శలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మేళా



నవ తెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మేళాను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మేళలో ఆరవ తరగతి నుండిపదవ తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులు రకరకాల ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ తయారుచేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ప్రిన్సిపల్ పి.భారతి దేవి మాట్లాడుతూ విద్యార్థులలో ఆగి ఉన్న సజనాత్మకతను బయటకు తీసేందుకు బయటకు తీసేందుకు ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని దాదాపు 150 కి పైగా ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిట్లను ప్రదర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ టీచర్ నీరజ మరియు మోడల్ స్కూల్ అధ్యాపక బందం పాల్గొన్నారు.

బాల్‌బాడ్మింటన్ జిల్లా జట్ల ఎంపిక



నవ తెలంగాణ మిరు-దొడ్డి

ఈ నెల 8న ఉమ్మడి మెదక్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-19 ఉమ్మడి మెదక్ జిల్లా బాల బాలికల జిల్లా జట్లని సంకల్ప్ వెల్ఫేర్ అసోసియేషన్ గ్రౌండ్ ఓల్డ్ ఎంబిజీలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా బాల్ బ్యాడ్మింటన్ నాయకుడు భైరయ్య మాట్లాడుతూ వీరంతా ఈ నెల 12 నుంచి 14 వరకు ఖమ్మం జిల్లా భువనకల్ లో జరిగే 67 వ రాష్ట్ర స్థాయి అండర్-19 బాల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటారన్నారు. బాలుర జట్టుకు కోచ్ గా చంటి, బాలికల జట్టు కోచ్ గా జలీల్,మేనేజర్ గా విజయసాయి వ్యవహరిస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ట్రెజరర్ శ్రీనివాసరెడ్డి,సంకల్ప్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు వెంకటరెడ్డి,సీనియర్ క్రీడాకారులు కిరణ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్ పాలిటెక్నిక్ క్రీడలో ఇందూర్ విద్యార్థుల ప్రతిభ



నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

ఇందూర్ కాలేజీ పాలిటెక్నిక్ విద్యార్థులు గజ్వేల్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి అంతర్ పాలిటెక్నిక్ 2022-23 క్రీడాల్లో ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వీపి రాజు సోమవారం తెలిపారు. కళాశాల నుండి 55 మంది విద్యార్థులు వివిధ విభాగల్లో పాల్గొని షటిల్ బ్యాడ్మింటన్ మరియు పరుగు పందెంలో మొదటి బహుమతి మరియు మిగితా విభాగల్లో ద్వితీయ, తతీయ బహుమతి సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ యాదయ్య పిఆర్ఓ రఘు వెంకటేష్ గోపీనాథ్ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా ట్రాన్స్ పార్మర్



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధి లోని పాములపర్తి కర్రోల్ల మల్లేశం పోలం వద్ద స్తంభానికి ట్రాన్స్ పార్మర్ బిగించారు. ఈ ట్రాన్స్ పార్మర్ పోలాల మధ్య ఒడ్డు పైన ఉండటంతో చసల ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ట్రాన్స్ పార్మర్ కాలిపోయి నప్పుడు ట్రాన్స్ పార్మర్ పాడై పోయినప్పుడు మళ్ళీ బిగించాడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ ట్రాన్స్ పార్మర్ వేరే చోటుకు అమర్చాలని విద్యుత్ ఏఈకి పల్లు మార్లు చెప్పిన ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. ఇప్పటికైనా సంబంధించిన అదికారులు సమస్యను తీర్చాలని రైతులు కోరుతున్నారు.

సంక్షేమ బోర్డు సాధన కోసం

సంఘర్షణ

- మోటర్ వాహన చట్టం 2019 సవరించాలి
- పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం.. కేరళ తరహా యాప్
- కార్మికోద్యమంపై ఆంక్షలు సరికాదు
- నేడు మెదక్.. రేపు సిద్దిపేట, సంగారెడ్డిలో సంఘర్షణ యాత్ర
- సంగారెడ్డిలో ముగింపు సభ

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీని పరిరక్షించాలని, కార్మికోద్యమాలపై ఆంక్షలు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రయివేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టీడబ్ల్యూఎఫ్-సీఐటీయూ) ఆధ్వర్యంలో సంఘర్ష యాత్ర సాగుతోంది. ఈ నెల 3న ఖమ్మం జిల్లాలో ప్రారంభమైన రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాలో మంగళవారం, బుధవారం సాగనుంది. తెలంగాణలో 20 లక్షలకు పైగా కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారు. ఆటో, టాక్సీ, గూడ్స్, స్కూల్ బస్‌ల్లో పనిచేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటర్ వాహన చట్టం 2019 వల్ల రవాణా రంగాన్ని కుదేలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీని నిర్వీర్యం చేస్తోంది. కార్మికోద్యమాలపై ఆంక్షల్ని కొనసాగిస్తుంది. తెలంగాణలో రవాణా రంగ కార్మికలు సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ చేపట్టిన సంఘర్షణ యాత్ర ఉమ్మడి మెదక్ జిల్లాలో జయప్రదం చేసేందకు మూడు జిల్లాల సీఐటీయూ కమిటీలు విస్తృత ప్రచారం చేశాయి.

సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాలో రవాణా రంగం విస్తరిస్తోంది. పెరుగుతున్న రవాణా అవసరాల రిత్యా ఆటోలు, ట్రాలీ, గూడ్స్, కార్లు, టాక్సీలు, స్కూల్ బస్, లారీల అవసరాలు పెరుగుతున్నాయి. పట్టణీకరణతో పాటు పారిశ్రామిక, వ్యవసాయ రంగాల అభివృద్ధి వల్ల రవాణా రంగం అవసరాలు కూడా పెరిగాయి. ముఖ్యంగా చదువుకున్న నిరుద్యోగులు ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధిగా జీవించేందుకు వీలుగా డ్రైవర్లు, వాహనదారులుగా జీవనం సాగిస్తున్నారు. మూడు జిల్లాల్లో ఆటో కార్మికులు 5 వేలక పైగానే ఉన్నారు. కళాశాల, స్కూల్, ప్రయివేట్ బస్సులు 5 వేల వరకు ఉన్నాయి. టాక్సీలు, గూడ్స్ రవాణా కార్మికులు కూడా వేల సంఖ్యలో ఉన్నారు. వీరికి చట్టపరమైన ఏలాంటి హక్కులు వర్తించడంలేదు. కేంద్ర ప్రభుత్వం అనురిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల ప్రభావం, డీజిల్, పెట్రోల్ ధరల పెరుగుదలతో రవాణా రంగ కార్మికులు బతకలేని పరిస్థితులేర్పడ్డాయి.

అమలుకు నోచని సంక్షేమ బోర్డు

రవాణా రంగ కార్మికలుకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. నిత్యం రోడ్లపై వాహనాలు నడిపే కార్మికులు ఏ చిన్నపాటి ప్రమాదానికి గురైనా పనిచేయలేకపోవడం, ఆసుపత్రుల ఖర్చులకు అప్పులపాలవ్వడం జరుగుతోంది. వయసు తీరిన తర్వాత వాహన రంగంలో పనిచేయలేకపోతున్నారు. వీరి సంక్షేమం కోసం బోర్డు ఏర్పాటు చేయాలి. 2006లో అప్పటి ప్రధాన మంత్రికి ఎఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ వినతిపత్రం ఇచ్చింది. అప్పట్లో వీవీ గిరి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ సంస్థ రవాణా రంగ కార్మికుల్లో అధ్యయనం చేసి నివేదిక ఇచ్చింది. దేశవ్యాప్తంగా సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సూచించింది. 15 ఏళ్లుగా ఆ నివేదిక అమలుకు నోచుకోలేదు. ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసే వరకు పోరాడుతామని కార్మికులు పేర్కొంటున్నారు.



మోటర్ వాహన చట్టం-2019

రాష్ట్రాల పరిధిలో ఉన్న రవాణా రంగాన్ని కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకునేందకు మోటర్ వాహన చట్టం-2019 తెచ్చింది. పర్మిట్స్ ఇవ్వడాన్ని సరళతరం చేస్తామని కేంద్రం చెప్పింది. అయినా ప్రమాదాలు పెరుగుతున్నాయి. కాలుష్యం పెరుగుతోంది. ట్రాఫిక్ జాం పెరిగింది. పెనాల్టీలు, పర్మిట్లను పెంచడం వల్ల ప్రమాదాలను తగ్గిస్తామని చెప్పింది. అందుకే చట్టాన్ని సవరించాలని సీఐటీయూ కోరుతుది. రోడ్డు రవాణా రంగంలో మౌళిక వసతులు కల్పించడం, ప్రజల్లో అవగాహన కల్పించడం పెంచాలి. సాధారణ వాహన యజమానులకు పైన్లు, పెనాల్టీలు భారంగా మారాయి. లక్ష వరకు పైన్ వేస్తున్నందున వాహనాలు నడపలేకపోతున్నారు. సిగ్నల్ జంప్, స్టాప్‌లైన్ దాటడం, ఓవర్‌టేక్ వంటి వాటికి పది వేల పైన్ వేస్తున్నందున చిన్న వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇన్సూరెన్స్ చెల్లింపుల్లోనూ మార్పులు చేశారు.

ఆర్టీసీ పరిరక్షణ కోసం పోరాటం

2019 చట్టంలో పర్మిట్ విధానంలో మార్పుతెచ్చారు. కాంట్రాక్ట్ క్యారేజి, స్టేజ్ క్యారేజీలుగా ఉన్న పర్మిట్‌లను నేషనల్ పర్మిట్‌గా మార్పు చేసి ప్రయివేట్ వాహన యజమానులు కూడా ఆర్టీసీ మాదిరే స్టేజీ క్యారేజ్‌లుగా నడుపుకునే అ వకాశం కల్పించారు. దీని వల్ల ఆర్టీసీ భవిష్యత ప్రశ్నార్ధకమైంది. మెదక్ రీజియన్ పరిధిలో 8 డిపోలున్నాయి. వీటిల్లో 804 మంది డ్రైవర్లు, 1257 మంది కండక్టర్లు, 676 బస్సులున్నాయి. నిత్యం 1.50 లక్షల కిలో మీటరులు తిరుగుతూ 1.40 లక్షల మంది ప్రయాణికుల్ని చేరవేస్తున్నారు. ప్రభుత్వం ఆర్టీసీకి ఇచ్చే సబ్సిడీలను తగ్గించడం, 1:2 రేషియోలో మూలధన పెట్టుబడి పెట్టకపోవడం వల్ల నష్టాల పాలవుతోంది. అద్దె బస్సుల సంఖ్యను పెంచుతున్నారు. ప్రజా రవాణా వ్యవస్థను దెబ్బతీసే విధానాలు మానుకోవాలని, ఆర్టీసీ కార్మికోద్యమంపై కొనసాగుతున్న ఆంక్షలు ఎత్తివేయాలని సంఘర్షణ యాత్ర డిమాండ్ చేస్తుంది.

నేడు సంగారెడ్డిలో సంఘర్షణ సభ

బి.సాయిలు, సీఐటీయూ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి



రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర రేపు సంగారెడ్డి పట్టణానికి చేరుకోనుంది. సంగారెడ్డి పర్యటనతో యాత్ర ముగియనుంది. ఈ సందర్భంగా పట్టణంలో నిర్వహించే సభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న రవాణా రంగ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలి. సంఘర్ష యాత్ర ద్వారా రవాణా రంగ కార్మికులు సంఘటితమయ్యారు. వారి హక్కుల కోసం సీఐటీయూ మరిన్ని ఉద్యమాలు నిర్వహించనుంది. ఈ నెల 9, 10 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా జీపు యాత్ర నిర్వహించాం. ఇతర కార్మికుల మాదిరే రవాణా రంగ కార్మికులు కూడా చట్టపరమైన హక్కులు, సదుపాయాల్ని సాధించుకునేందకు సంఘటమై పోరాడాలి. కేరళ ప్రభుత్వం మాదిరే తెలంగాణలో కూడా సవారీ అనే యాప్‌ను తీసుకురావాలి. తెలంగాణలో ప్రయివేట్ అగ్రిగేటర్ల దోపిడి నుంచి కార్మికుల్ని కాపాడాలి. ముగింపు సభలో ఎఐఆర్‌టీడబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. వీరయ్య, పుప్పాల శ్రీకాంత ప్రసంగిస్తారు.

ప్రమాద బీమా, ఇఎస్ఐ, పీఎఫ్ ఇవ్వాలి

ఎం.భాస్కర్, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు



రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్‌కు ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలి. రవాణా రంగంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. బీమా సదుపాయం లేకపోవడం వల్ల కార్మికుల కుటుంబాలు వీధన పడుతున్నాయి. ఇతర కార్మికుల మాదిరే పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి. పెంచిన ఓవర్ లోడ్ పెనాల్టీలు తగ్గించాలి. పెంచిన డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరల్ని తగ్గించాలి. కార్మికులు పట్టణాల్లో కోరిన చోట అడ్డాలు, పార్కింగ్ కోసం స్థలాలను ఏర్పాటు చేయాలి.

అర్హులైన వాళ్లకు డబుల్ ఇళ్లు ఇవ్వాలి

అంగడి చంద్రం, జిల్లా నాయకులు



రవాణా రంగ కార్మికులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి. ఆటో, టాక్సీ, ట్రాలీ, స్కూల్ బస్ డ్రైవర్లుగా పనిచేస్తున్న వాళ్లంతా కిరాయి ఇళ్లల్లో ఉంటున్నారు. సిద్దిపేట జిల్లాలో ఉన్న రవాణా రంగ కార్మికులకు ప్రభుత్వం డబుల్‌బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలి. హైవేలపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ల ఎత్తును తగ్గించాలి. సిద్దిపేటలో జరిగే సంఘర్షణ యాత్రను రవాణా రంగ కార్మికులు జయప్రదం చేయండి

ప్రజల పక్షాన నవతెలంగాణ

- క్యాలెండర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్

ప్రజల కోసం నిలబడుతూ వారి పక్షాన వార్తలు రాసే పత్రిక నవతెలంగాణ అని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం కల్హేర్ మండలం ఖానాపూర్‌లోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో కల్హేర్ జెడ్పీటీసీ నర్సింహారెడ్డితో కలిసి నవతెలంగాణ దినపత్రిక నూతన 2023 సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీడియాలో వస్తున్న ఫెడదోరణులకు నవతెలంగాణ దూరంగా ఉంటుందన్నారు. ఆర్థిక, రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తున్న నవతెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కల్పితాలు, అసత్యాలు కాకుండా వార్తను వార్తగా ఇవ్వడంలో నవతెలంగాణ ముందుటదన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి



మెదక్ జిల్లా డెస్క్ ఇన్‌చార్జి హన్మకొండ జంగయ్య, ఉమ్మడి మెదక్ జిల్లా ప్రాంతీయ ప్రతినిధి మేకల కృష్ణయ్య, నారాయణఖేడ్ రిపోర్టర్ రాములు, పెద్దశంకరంపేట రిపోర్టర్ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

వంద పడకల ఆసుపత్రి నిర్మించాలి

సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో

నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబోయే ప్రభుత్వ ఆసుపత్రిలో వంద పడకలు ఉండే విధంగా చూడాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో డిమాండ్ చేశారు. సోమవారం వెంకట మావో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి ఉందని, ఇందులో డాక్టర్లు, సిబ్బంది, నూతన పరికరాలు అందుబాటులో లేవన్నారు. డాక్టర్లను, సిబ్బందిని, అధునాతన పరికరాలను వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. కొత్తగా నిర్మించబోయే ఆసుపత్రి వంద పడకల ఆసుపత్రిగా నిర్మాణం చేపట్టాలన్నారు. ఆసుపత్రి పాల శీతలీకరణ కేంద్రానికి ౹ కేటాయించిన స్థలంలో కాకుండా నూతన ఆసుపత్రికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. మంగళవారం మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేయబోతున్న ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా నిర్మాణం చేపట్టాలన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంతోపాటు చేర్యాల, మద్దూరు, కొమరవెల్లి, దూల్మిట మండలాల ప్రజలకు నిర్మించబోయే ఆసుపత్రి ఉపయోగకరంగా ఉండాలంటే వంద పడకల ఆసుపత్రిగా మార్చాలన్నారు. ప్రస్తుతం ఉన్న 30 పడకల ఆసుపత్రిని తిరిగి నూతనంగా నిర్మించినా చేర్యాల ప్రాంత ప్రజలకు పెద్ద ఉపయోగం ఉండదని గుర్తు చేశారు. బోయిని మల్లేశం, రాళ్ల బండి నాగరాజు, కత్తుల భాస్కర్ రెడ్డి, రేపాక కుమార్ ఉన్నారు.

గజ్వేల్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి

కొండపోచమ్మ డైరెక్టర్ గోలి సంతోష్

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని కొండపోచమ్మ దేవస్థానం డైరెక్టర్ గోలి సంతోష్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కృషితో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌కు నిధులు కేటాయించి పనులు ముందు సాగుతున్నాయన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆదర్శ మున్సిపాలిటీగా పేరుగాంచిందన్నారు. మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి ప్రత్యేక దృష్టి పెట్టి మున్సిపల్‌ను వేగంగా అభివృద్ధి చేస్తున్నారన్నారు. తెలంగాణ సంక్షేమ పథకాలను కౌన్సిలింగ్ సభ్యులు, కొండపోచమ్మ, నాచారం దేవస్థానం చైర్మన్, డైరెక్టర్లు ప్రజల్లోకి తీసుకుపోతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ నిర్మాణం కోసం గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కెసిఆర్ కిట్లు, రైతుబంధు, రైతు బీమా, ఆసరా పింఛన్, ముఖ్యమంత్రి సహా నిధి ఎందరికో వరంగా నిలిచినట్లు పేర్కొన్నారు. 2024 లో తిరిగి బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకుపోతున్నామన్నారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ ఒంటేరు ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ నియోజకవర్గంలో అభివద్ధి పనులపై ప్రత్యేక దష్టి పెట్టి చేస్తున్నారన్నారు.

రక్తదానం చేయండి

నవ తెలంగాణ-రాయపోల్

రక్తదానం మహాదానమని, దానాలలోకెల్లా రక్త దానం చాల గొప్పదని, ప్రాణాలు కోల్పోయే స్థితి నుండి ఎంతోమంది ప్రాణాలను రక్షించొచ్చని, రక్తదానం చేయడంవల్ల కొత్త జీవితాన్ని ప్రసాదించవచ్చని రాయపోల్ జెడ్పిటిసి లింగంపల్లి యాదగిరి అన్నారు. సోమవారం అత్యవసర సమయంలో ఓ మహిళకు బి పాజిటివ్ రక్తం అవసరం ఉందని తెలియగానే వెళ్లి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపోల్ మండలం తిమ్మక్ పల్లి గ్రామానికి చెందిన కారుపాకుల వల్లవ్వ గజ్వేల్ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఆమెకు అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం అవసరమైంది. సమాచారం అందిన వెంటనే గజ్వేల్ పివి నరసింహారావు చారిటబుల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ వెళ్లి రక్తదానం చేయడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితులలో పేషెంట్ కి రక్తదానం చేయడం ఎంతో ముఖ్యమని చాలామంది రక్తదానం చేయడం వలన అనారోగ్యానికి గురవుతామని అపోహ పడతారని దీనివల్ల రక్తదానం చేయడానికి ముందుకు రాలేకపోతున్నారు. కానీ వాస్తవానికి రక్తం దానం చేయడం వలన అనారోగ్యానికి గురికామన్నారు. మన శరీరంలో ఉండే పాత రక్త కణాలు తొలగిపోయి కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయని వాటి ద్వారా ఉత్సాహంగా ఆరోగ్యంగా ఉంటామన్నారు. అత్యవసర సమయంలో రక్తదానం చేయడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఎంతో మంది ప్రాణాలు రక్షించడానికి వీలుంటుందని అలా మన ద్వారా రక్తాన్ని స్వీకరించిన వారు కోలుకొని వారి ముఖములో వ్యక్తం చేసే సంతోషం గొప్ప వరంలాంటిదన్నారు. అనంతరం అత్యవసర సమయంలో బి. పాజిటివ్ పేషెంట్ కుటుంబ సభ్యులు ఆస్పత్రి వైద్య బందం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



కంటి వెలుగును విజయవంతం చేయాలి



నవతెలంగాణ-ఝరాసంగం

2023 జనవరి 18 నుంచి 14 జూన్ 2023 వరకు 100 రోజుల కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో సుజాత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి సమావేశ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో అన్ని సౌకర్యాలు కల్పించి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా వైద్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. లబ్దిదారులకు కంటి పరీక్షలతో పాటు కండ్లజోడు కల్పించే విధంగా కృషి చేయాలన్నారు. కాగా ఇప్పటికే పంచాయతీలలో నిధులు లేక ఎలాంటి కార్యక్రమాలు చేయలేకపోతున్నామని, కంటి వెలుగు కార్యక్రమానికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని అధికారుల దృష్టికి సర్పంచ్‌లు తీసుకొచ్చారు. ఏపీడి జయదేవ్, సూపరిండెంట్ మారుతి విట్టోభా, మండల వైద్యాధికారి, సిహెచ్‌ఓ సుదర్శన్, ఏటీఎం బాలకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి

నవతెలంగాణ-జోగిపేట

సంగారెడ్డి జిల్లాలో జరిగిన ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నాసర్ పాటిల్ అన్నారు. సోమవారం జోగిపేట ఎంఆర్‌సి భవన్ ముందు టీపీటీఎఫ్ క్యాలెండర్‌ను ఎంఈఓ కృష్ణతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల అక్రమ వరకు అడ్జస్మెంట్ రద్దుచేసి అవసరమైన పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించాలన్నారు. జిల్లాలో సబ్జెక్టు ఉపాధ్యాయులు లేక విద్యాబోధన సరిగా జరగడం లేదన్నారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో సబ్జెక్టు ఉపాధ్యాయులు లేకపోవడం బాధాకరమన్నారు. అవసరం కంటే ఎక్కువ ఉపాధ్యాయులు ఉన్న పాఠశాలల నుంచి ఉపాధ్యాయులు లేని పాఠశాలలకు వర్క్ అడ్జస్మెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ సెల్ కన్వీనర్ సాయిలు చారి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చంద్రప్రకాష్, సర్ఫ రాజ్ అలీ, జిల్లా కౌన్సిలర్ చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు అజీమ్, సిరాజ్, ఆత్మబంధవ్, నిర్మల తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

నిజాంబాద్ జిల్లా కోటగిరి పాఠశాలలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడిపై దాడి చేసిన సంఘపరివార్ కార్యకర్తలను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సంగారెడ్డి జిల్లా కేంద్రం స్థానిక ఐబి వరకు వివిధ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూఎస్‌పీసీ నాయకులు టీ.లక్ష్మారెడ్డి, బి. సాయిలు, రామచందర్ అనుముల మాట్లాడుతూ.. మల్లికార్జున్ అనే ఉపాధ్యాయుడి పట్ల అమానుషంగా ప్రవర్తించిన దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. పాఠశాలల్లో విద్యాబుద్ధులు నేర్పించే టీచర్లను అవమానపరచడం సరికాదన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా మూఢవిశ్వాసాలే నమ్మాలని ప్రోద్బలం చేయడం ఎంతో ఆక్షేపనీయమన్నారు. ఇలాంటి మూకదాడులు తెలంగాణలో చోటు చేసుకోవడం శోచనీయమని.. బాధ్యులైన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలన్నారు. పాఠశాలల్లో ఇతరులకు ప్రవేశం లేకుండా రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు పి. శ్రీనివాసరావు, మల్లికార్జున్, సంజీవయ్య, విజయానంద్, సుదర్శన్, చందర్ రాథోడ్, రవీందర్, సోమశేఖర్, రాజు, దేవేందర్, ఈశ్వర్, సింహాచలం, జగన్మోహన్, సుచరిత, ప్రగతి, జ్యోతి, కిషన్, సిద్దేశ్వర్, సామెల్ తదితరులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమానికి సాయం

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిధిలోని పెద్దమ్మ గూడెం సంతన్న గారి మహేష్ యాదవ్ జన్మదిన సందర్భంగాపటాన్చెరువు మండలం ఇంద్రేశం పరిధిలోని మదర్ మేరీ అనాథ వృద్ధుల సేవ ఆశ్రమం లోని వృద్ధులకు నిత్యావసర సరుకులు సరుకులు,బియ్యం, పండ్లు, పంపిణీ చేశారు.మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు వారి మిత్రబృందం ప్రతినిధులు సీత రాజు యాదవ్,శ్రీకాంత్ యాదవ్,సాయి కుమార్ యాదవ్,ఎల్లేష్ యాదవ్ కొనే సంతోష్ యాదవ్ తదితరులు వృద్ధాశ్రమంలో అనాథలకు ఆప్యాయతను పంచుతూ ఘనంగా జరుపుకున్నారు.




ముగ్గురి రిమాండ్

నవతెలంగాణ-నంగునూరు

వ్యక్తి మరణానికి కారణమైన ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు సిద్దిపేట రూరల్ సీఐ జానకీ రాంరెడ్డి తెలిపారు.ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. ఈ నెల ఐదున నంగునూరు మండలంలోని అంక్షాపూర్ గ్రామానికి చెందిన దేవులపల్లి యాదయ్యను భూమి విషయంలో వారి పాలివారైనా దేవులపల్లి మరియమ్మ, దేవులపల్లి ఆనందం, దేవులపల్లి రవి ముగ్గురు కలిసి పొలం వద్ద గొడ్డలి, కొడవలి, కట్టెలతో కొట్టారు. ఈ నెల 7న చికిత్స పొందుతూ గాంధీ ఆసుపత్రిలో యాదయ్య చనిపోయాడు. వ్యక్తి మరణానికి కారణమైన నిందితులు ఆనందం, రవి, మరియమ్మల పైన మర్డర్ కేసు నమోదు చేశామన్నారు.సోమవారం ముగ్గురిని అరెస్ట్ చేసి, జ్యూడీషియల్ రిమాండ్ కు పంపామని సీఐ జానకి రామ్ రెడ్డి తెలిపారు.

నవతెలంగాణ 2
సంగారెడ్డి
మంగళవారం 10 జనవరి 2023



సమీకృత దుకాణాల అద్దె తగ్గించాలని మంత్రికి విజ్ఞప్తి

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన సమీకృత దుకాణాల అద్దెను తగ్గించాలని మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్ మంత్రి హరీశ్‌రావును కలిసి విజ్ఞప్తి చేశారు. అధికారులు నిర్ణయించిన వేలంపాట ప్రారంభ ధర మార్కెట్‌లో ఉన్న వేరే షాపింగ్ కాంప్లెక్స్‌లోని దుకాణాల అద్దె కంటే చాలా అధికంగా ఉన్నదని మంత్రికి తెలిపారు. దీంతో పేద వ్యాపారాలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. వేలంపాట ప్రారంభ ధరను తగ్గించాలని కోరారు.



నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌ను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

నిజామాబాద్ జిల్లా కలెక్టర్‌ను సస్పెండ్ చేయాలని, నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, కోర్ట్ సిబ్బందిపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని సంగారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ఎదుట సోమవారం రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బార అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. న్యాయవ్యవస్థను కించపరిచేలా వ్యవహరించిన జిల్లా కలెక్టర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాద సంఘ సభ్యులు శ్రీరాములు, రమాదేవి, కే.ఆంజనేయులు, న్యాయవాదులు సుభాష్, ఆనంద్, చంద్రశేఖర్, శ్రీనివాస్, పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పాల్గొన్నారు.





ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి కాపాడాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

రామచంద్ర రెడ్డి నగర్ సర్వే నంబర్ 403లో గల ప్రభుత్వ భూమిని కబ్జా నుంచి కాపాడాలని కొందరు సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేసి అనంతరం అదనపు కలెక్టర్ రాజర్షి షాకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు, బీజేపీ నాయకులు కొండాపురం జగన్ మాట్లాడుతూ.. రామచంద్ర రెడ్డి నగర్ కాలనీ సర్వే నంబర్ 403లో ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కబ్జాదారుల నుండి భూమిని కాపాడాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశోక్, సురేష్, విజయ లక్ష్మి, రవి, రాజు తదతరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సన్మానించిన జర్నలిస్టులు

నవతెలంగాణ-నారాయణఖేడ్

అర్హులైన జర్నలిస్టులకు నారాయణఖేడ్‌లో ఇండ్ల స్థలాలు ఇచ్చినందుకు గానుఎమ్మెల్యే భూపాల్ రెడ్డిని టీయూడబ్ల్యూజేయు నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి సయ్యద్ అసిఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇస్తారి వెంకటేష్, జిల్లా నాయకులు రవీందర్ షెట్కార్, నారాయణఖేడ్ నాయకులు జీవన్ పాటిల్, మొహమ్మద్ అలిమ్, సత్యం, వెంకటేష్, విఠల్, జావిద్ పాల్గొన్నారు.



వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-జహీరాబాద్

మొగుడంపల్లి మండలానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మొహమ్మద్ కుతుబద్దీన్ సోదరుడు మొహమ్మద్ అహ్మద్ యొక్క కుమార్తె వివాహం జహీరాబాద్ పట్టణంలోని పటేల్ ఫంక్షన్స్ హాల్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలో ఎమ్మెల్యే మాణిక్‌రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివ కుమార్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మహ మ్మద్ తన్వీర్, ఆత్మ చైర్మెన్ పెంటారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మెన్ గుండప్పా, మాజీ ఎంపీపీ విజయ కుమార్, పట్టణ అధ్యక్షులు సయ్యద్ మోహిఉద్దీన్, మండల అధ్యక్షులు రాముల యాదవ్, సీడీసీ చైర్మెన్ ఉమాకాంత్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.



ఆడపిల్ల పెండ్లికి కల్యాణ లక్ష్మి ఓ వరం

నవతెలంగాణ-రాయికోడ్

పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్లకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ ఓ వరంలా మారాయని స్థానిక జెడ్పీటీసీ మల్లికార్జున పాటిల్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సింగీతం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో ఆడపిల్లలకు ఉన్నత స్థానం కల్పించి ఆడబిడ్డ పెళ్లికి పెద్దన్నగా ఉండి ఒక్క లక్ష 116 రూపాయలను సీఎం కేసీఆర్ అందజేస్తున్నాం న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మమత అశోక్, తహసీల్దార్ ప్రభలు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బసవ రాజ్ పటేల్, మాజీ డీసీఎంఎస్ చైర్మెన్ సిద్ధాన్న పటేల్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శంకర్, ఆత్మ కమిటీ చైర్మన్ విట్టల్, వరం ఉపాధ్యక్షులు తుకారం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారుతి, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

12న అంబేద్కర్ స్టేడియంలో వివేకానంద జయంతి వేడుకలు

నవతెలంగాణ-సంగారెడ్డి

ఈనెల 12న స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టేడియంలో వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించనున్నట్టు జిల్లా యువజన మరియు క్రీడల అధికారి రామచందర్ రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు వేడుకలు ప్రారంభమవుతాయన్నారు. యువజన సంఘాల ప్రతినిధులు, యువ తి, యువకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జహీరాబాద్

బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ జహీరాబాద్ తాలూకా క్యాలెండర్‌ను సోమవారం అధ్యక్షులు రాజ్ కుమార్ దేశ్ పాండే ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. బ్రాహ్మణ సమాజ సేవా సంస్థ జహీరాబాద్ నియోజకవర్గం కార్యవర్గ సభ్యులు సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఫిబ్రవరి మొదటి వారంలో ఒకటి రెండు మూడు తేదీల్లో నిర్ణయించిన ఉపనయనాల గురించి చర్చించారు. ఆ సంఘం ప్రధాన కార్యదర్శి బాలచందర్ జోషి, కృష్ణారావు కులకర్ణి, పరమేశ్వర అయ్యర్, భగవాన్ కులకర్ణి, శ్రవణ్ కులకర్ణి, రాఘవేంద్రరావు కిషోర్ కులకర్ణి, మహిళా అధ్యక్షురాలు సరస్వతి కులకర్ణి, ప్రధాన కార్యదర్శి అఖిల జోషి, మంజుల కులకర్ణి, భవాని, గాయత్రి అయ్యర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి సహకరించండి

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు సిఎస్ఆర్ నిధులు అందజేసి జిల్లా అభివృద్ధికి సహకరించాలని అదనపు కలెక్టర్ రాజర్షి షా పరిశ్రమల ప్రతినిధులను కోరారు. సోమవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో జిల్లాలోని క్లస్టర్ 3 మరియు 4లో గల వివిధ పరిశ్రమల ప్రతినిధులు, సంబంధిత సిఎస్ఆర్ నిధుల జిల్లా పర్యవేక్షణా కమిటీ సభ్యులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కంపెనీస్ యాక్ట్ మేరకు సిఎస్ఆర్ నిధులను అందించి చేయూత నివ్వాలన్నారు. సిఎస్ఆర్ నిధుల వినియోగంలో జిల్లాకు ప్రాధాన్యత నివ్వాలన్నారు. ఆయా కంపెనీలకు గత ఐదేండ్లలో వచ్చిన ప్రాఫిట్, సిఎస్ఆర్ కింద జిల్లాలో, జిల్లా బయట, రాష్ట్రంలో, రాష్ట్రం బయట వెచ్చించిన నిధులకు సంబంధించి సరియైన సమాచారం, సంతకంతో కూడిన కాపీలను సంబంధిత పర్యవేక్షక కమిటీ అధికారులకు అందించాలని సూచించారు. టర్న్ ఓవర్ ప్రాఫిట్‌లో రెండు శాతం సిఎస్ఆర్ కింద నిధులను జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ చేయాలన్నారు. కంపెనీ యాక్ట్, సిఎస్ఆర్ గైడ్లెన్స్ విధిగా పాటించాలని కోరారు. సిఎస్ఆర్ లో ఏ పనులు చేపట్టినా, సమాచారాన్ని జిల్లా అడ్మినిస్ట్రేషన్‌కు ముందుగా తెలియచేసి, కలెక్టర్ అప్రూవల్ తీసుకోవాలని సూచించారు. సిఎస్ఆర్ నిధులు సముచిత మార్గంలో



వెళ్లాలని తెలిపారు. ఈ సమీక్షలో సిపిఓ మనోహర్, జిల్లాలోని క్లస్టర్ 3 లో గల గణపతి సుగర్స్ లిమిటెడ్, వరుణ్ బేవరేజెస్ లిమిటెడ్, రిట్టిజ్ ఇండియా లిమిటెడ్, ఎస్సీఎల్ వేఖా ప్రైవేట్ లిమిటెడ్, ఎస్ టైర్స్ లిమిటెడ్, అరబిందో ఫార్మా, ఎంఎస్ఎన్ లాబరేటరీ స్, ల్యామ్ టివి లిమిటెడ్, కోవలెంట్ ల్యాబరేటరీస్, హనర్ లాంచ్ లిమిటెడ్ యూనిట్-5, అరబిందో ఫార్మా యూనిట్ 1 అండ్ 9, ఎస్సీఎల్ లిమిటెడ్, ఏ బి ఇన్ బేవ్, ఎస్బి ఆర్గానిక్స్ లిమిటెడ్, ఎస్బి హెల్త్ కేర్, క్లస్టర్ 4 లోని అస్సాం కార్డమ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, ప్రాక్సర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, గ్లాండ్ ఫార్మా లిమిటెడ్, ఆప్టిమస్ ఫార్మా లిమిటెడ్, ఎంఎస్ఎన్ లాబరేటరీస్‌తోపాటు పలు కంపెనీల ప్రతినిధులు, సిఎస్ఆర్ నిధుల పర్యవేక్షణ కమిటీలోని అధికారులు పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని ముంగి చౌరస్తాలో గల ఎస్ఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో రూ.1,19,13,804 విలువ గల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే కే.మాణిక్‌రావు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదింటి ఆడపిల్లల పెండ్లిళ్ల వారి తల్లిదండ్రులకు భారం కావొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఈ పథకాలను తీసుకువచ్చారన్నారు. ప్రతీ ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమేష్ బాబు, ఎంపీపీ అంజమ్మ, జెడ్పీటీసీ స్వప్న భాస్కర్, ఎంపీపీ ఉపాధ్యక్షుడు గౌసోద్దీన్, డిప్యూటీ తహసిల్దార్ విజయలక్ష్మి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రవీందర్, మాజీ జెడ్పీటీసీ చంద్రప్ప , ముంగి నరసింహారెడ్డి, పాండురంగ రెడ్డి , ముంగి సయ్యద్ షకీల్ తదితరులు పాల్గొన్నారు.

మోటార్ వాహన చట్టం 2019ని సవరించాలి

- రవాణ రంగ కార్మికుల సంఘర్షణ యాత్ర ప్రారంభం

నవతెలంగాణ-సంగారెడ్డి

మోటార్ వాహన చట్టం -2019ని సవరించాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో రవాణా రంగ కార్మికుల సంఘర్షణ యాత్రను సోమవారం రైతు బజార్ వద్దగల కార్ల అడ్డా వద్ద సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా రంగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలన్నాలని.. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని కోరుతూ సంగారెడ్డిలో ప్రారంభమైన ఈ జాత జిల్లాలోని అన్ని మండలాల్లో ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్ల అడ్డాల దగ్గరికి వెళ్లి సమస్యలు తెలుసుకుంటుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 3న ఖమ్మంలో ప్రారంభమైన జాత రాష్ట్రమంతా తిరిగి ఈనెల 11న సంగారెడ్డిలో ముగిస్తుందని.. ఆ ముగింపు సభలో పెద్ద ఎత్తున రవాణా రంగ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రవాణా రంగ కార్మికుల మీద ఎనలేని



భారాన్ని వేస్తూ ఎంవి యాక్ట్ 2019 సవరణ చేసిందన్నారు. దీనితో రవాణాకరంగ కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని వెంటనే ఈ చట్టాన్ని సవరణ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల మంది పైగా ఉన్న రవాణా రంగంలో కార్మికులు పనిచేస్తున్నారని వారికి ఎలాంటి సంక్షేమ బోర్డు లేదన్నారు. వెంటనే వీరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి, మోటార్ ట్రాన్స్పోర్ట్ జిల్లా నాయకులు మధు, వెంకటేష్, మహేందర్, మల్లేశం, రాజు, గోపాల్, షబ్బీర్, శ్రీధర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మైలాన్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

జిన్నారం మండలంలోని గడ్డపోతారంలో గల మైలాన్ పరిశ్రమలో యాజమాన్యం నిర్లక్ష్యంతోనే ఆదివారం జరిగిన ప్రమాదంలో ముగ్గురు కార్మికులు మృతి చెందారని.. వెంటనే యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పరిశ్రమ వద్ద పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. పరిశ్రమ లోపల ఘటనా స్థలాన్ని పరిశీలించిన అనంతరం రాజయ్య మాట్లాడారు. యజమాన్యం నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందన్నారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కాగా పరిశ్రమలోనికి ఎవ్వరినీ రానివ్వకుండా ప్రమాదాన్ని దాచే ప్రయత్నం చేస్తున్నారని.. ఇది సరికాదన్నారు. కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని.. రక్షణ పరికరాలు కూడా ఇవ్వట్లేదన్నారు. కార్మికులకు న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ మధ్యనే బొల్లారంలో గల మైలాన్ పరిశ్రమలో యజమాన్యం వేధింపులు భరించలేక ఒక కార్మికుడు ఆత్మహత్యయత్నం చేసుకున్న సంగతిని గుర్తు చేశారు. సీఐటీయూ క్లస్టర్ నాయకులు శ్రీధర్ రావు, టీఐడీసీ జనరల్ సెక్రెటరీ భాస్కర్ రెడ్డి, సీఐటీయూ నాయకులు చంద్రశేఖర్, వేణు, శ్రీనివాస్, న్యూ ల్యాండ్ జనరల్ సెక్రెటరీ వెంకటేశం, హమాలీ యూనియన్ నాయకులు సాయిలు, కృష్ణ, డేవిడ్, రాము తదితరులు పాల్గొన్నారు.

కులం పేరుతో టీచర్‌ను దూషించిన మతోన్మాదులను కఠినంగా శిక్షించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

నిజామాబాద్ జిల్లా కోటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల దళిత ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌ను కులం పేరుతో దూషించి బలవంతంగా గుడికి తీసుకెళ్లి బొట్టు పెట్టించి అవమానించిన మతోన్మాద బీజేపీ, వీహెచ్‌పీ దుండగులను కఠినంగా శిక్షించాలని సామాజిక ప్రజాసంఘాల నాయ కులు రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. సంగారెడ్డిలోని అంబేద్కర్ భవన్‌లో సామాజిక ప్రజాసం ఘాల నాయకుల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గొర్రెను గుడి దగ్గర బలిచ్చిన చందంగా బలవంతంగా మెడలు పట్టి లాక్కెళ్లి జై శ్రీరాం అనాలని, బొట్టు పెట్టుకోవాలని మల్లిఖార్జున్‌ను ఒత్తిడి చేసి.. పరుష పదజాలంతో దూషించారని విమర్శి ంచారు. ఒక సైన్స్ టీచర్ మూఢత్వాలు ఎందుకు బోధిస్తాడా అని ప్రశ్నించారు. మతోన్మాదులు రౌడీయిజం చేసి ఎస్సి టీచర్‌ను భయ భ్రాంతులకు గురిచేశారన్నారు. ఘటన జరిగి ఇన్ని రోజులైనా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఈ ఘటనలో పాల్గొన్న మతోన్మాదులను కఠినంగా శిక్షించాలని.. రాజ్యాంగ హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. సామాజిక నాయకులు అనంతయ్య నాగయ్య కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానిక్, సాహసం రాష్ట్ర అధ్య క్షులు ముప్పారం ప్రకాష్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఇమ్మయ్య, దుర్గయ్య, సామాజిక సంఘాల నాయకులు వేణు, బస్వరాజ్, పోతురాజు పవన్, సురేష్, ప్రవీణ్, భానుతేజ, రాజు, ఎర్రదాస్, అనిల్ తదితరులు పాల్గొని మాట్లాడారు.



మహిళా టీచర్లకు సన్మానం

నవతెలంగాణ-మునిపల్లి

మండలానికి చెందిన మహిళా ఉపాధ్యాయులను ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం సంగారెడ్డిలోని సెయింట్ ఆంథోని ఉన్నత పాఠశాల లో జరిగిన సావిత్రిబాయి పూలే 192వ జయంతి ఉత్సవాల సందర్భంగా మునిపల్లి మండలానికి చెందిన ఐదు మంది ఉపాధ్యాయులను సన్మానించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయునిలు సంతోషమ్మ, సంగమణి (ప్రాథమిక పాఠశాలకు కంకోల్) ఎస్తేరు రాణి (కస్తూరిబా గాంధీ



విద్యాలయం తాటిపల్లి)అనిత,వినోద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దచెల్మడ సన్మానం పొందిన వారిలో ఉన్నారు.

సర్వేనెంబర్ 261 రైతుల సమస్యలను పరిష్కరిస్తాం

- అన్నారంలోనే మీ సేవా ఏర్పాటు చేసి.. వెంటనే పట్టాలిస్తాం
- అదనపు కలెక్టర్ వీరారెడ్డి

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం గ్రామపంచాయతీ పరిధిలో గల 261 సర్వేనెంబర్‌లోని రైతుల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని అదనపు కలెక్టర్ వీరారెడ్డి హామీ ఇచ్చారు. రైతులు అపోహలు వీడి.. సర్వేకు సహకరించాలని కోరారు. కాగా 261 సర్వే నెంబర్‌లోని భూములను కొన్నేండ్లుగా రైతులు సాగు చేస్తున్నారు. ఇందుకు సంబంధించి 117 మందికి పట్టా సర్టిఫికేట్లు కూడా ఉన్నాయి. అయితే ఇది ప్రభుత్వ భూమి అని చెబుతూ.. కొత్తగా వారికి పట్టాలివ్వలేదు. దీంతో రైతుబంధు, రైతుబీమా పథకాలు వారికి అందట్లేదు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే, అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఫలితం దక్కలేదు. దీంతో ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న సర్పంచ్ తిరుమల వాసు గతంలో కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో సోమవారం స్వయంగా అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారం గ్రామ పంచాయతీకి వచ్చారు. రెవెన్యూ అధికారులతో కలిసి రైతులకు అవగాహన కల్పించారు. గతంలో రెవెన్యూ అధికారులు సర్వేకు వచ్చినప్పుడు తమ భూములను లాక్కోవడానికే సర్వే చేస్తున్నారనే అనుమానంతో స్థానిక రైతులు అడ్డుకున్నారని గుర్తు చేశారు. రైతులకు న్యాయం చేయడానికే అధికారులు





సర్వే చేస్తున్న అధికారులు..

సర్వే కోసం వచ్చారన్నారు. కాగా అన్నారంలోనే మీ సేవాను ఏర్పాటు చేసి.. పొజిషన్‌లో ఉన్న 117 మంది రైతులకు పట్టా సర్టిఫికేట్లు చూసి అక్కడే కొత్త పట్టాపాసు బుక్కులు ఇస్తామని హామీ ఇచ్చారు. అందుకు మీరందరూ సర్వేకు సహకరించాలని కోరగా.. రైతులు ఒప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సురేష్ మోహన్, డీఎల్‌పీఓ సతీష్‌రెడ్డి, తహసీల్దార్ సుజాత, సర్వేయర్స్ తదితరలుఉ పాల్గొన్నారు.

అలరించిన కవి సమ్మేళనం



నవతెలంగాణ-రామచంద్రాపురం

రామచంద్రాపురం పరిధిలోని అమీన్‌పూర్ మండల కార్యాలయంలో మెదక్ జిల్లా రచయితల సంఘం నిర్వహించిన కవిసమ్మేళనం మరియు పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమం అందరినీ ఎంతగానో అలరించాయి. పటాన్చెరువు పట్టణ ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయిని, కవయిత్రి మరియు కథ రచయిత్రి అయినా జవేరియా రచించిన మూడో కవిత సంపుటి 'చిగురించిన చెట్టు' పుస్తకంను ఆచార్య వేణు చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ కవులందరు జవేరియా సాహిత్య సేవను ఎంతగానో కొనియాడారు. రచయిత్రి జవేరియా రాసిన ఎన్నో కవితలను సమీక్షలో భాగంగా విశ్రాంత తెలుగు ఉపాధ్యాయులు బ్రహ్మము తన దైన శైలిలో చదివి వినిపించడంతో పాటు ఆమెను అందరు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రుక్మాభట్ల కృష్ణమూర్తి, ఆచార్య రావికంటి వసునందన్, విశ్రాంత విద్యాధికారి రాంరెడ్డి, సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఆచార్య పద్మశ్రీ, సూర్యనారాయణ శర్మ, గాయత్రి మరియు జ్యోతి పాల్గొని సాహిత్య పరంగా తెలుగు భాషకు ఎనలేని సేవ చేస్తున్న జవేరియ ను అభినందించారు. కవులు, కళాకారులను ప్రభుత్వం ఆదరించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

లయన్స్ క్లబ్ ఆఫ్ సంగారెడ్డి సేవలు అభినందనీయం

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పరిధిలోని పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ చేస్తున్న అవగాహనా కార్యక్రమాలు, వైద్యసేవలు అపూర్వమని ప్రోగ్రాం చైర్మెన్, రీజియన్ చైర్మన్ లయన్ కే.రాంచందర్ అన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 పరిధిలోని రీజియన్ 1 కనెక్ట్ రీజన్‌మీట్ మియాపూర్‌లోని విశ్వనాథ్ గార్డెన్స్‌లో సోమవారం కన్నులపండుగగా సాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి క్లబ్‌కు ఆరు అవార్డులు రావడం పట్ల క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు లయన్ లాడె మల్లేశం,లయన్ మంగళపర్తి వెంకటేశంలను అభినందించారు. బెస్ట్ ప్రెసిడెంట్ ఆఫ్ రీజన్‌గా లయన్ లాడె మల్లేశం, ఎక్సలెంట్ సెక్రెటరీ ఆఫ్ రీజన్‌గా లయన్ మంగళపర్తి వెంకటేశంలు అవార్డులను అందుకున్నారు. రీజియన్ అవుట్ స్టాండింగ్ స్కబ్ ప్రజెంటేషన్‌గా క్లబ్‌కు అవార్డు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులతో పాటు డిస్ట్రిక్ట్ చైర్మెన్ లయన్ నాయి



కోటి రామప్ప,ఏరియా లీడర్ లయన్ అనంతరావ్ కులకర్ణి, ఉపాధ్యక్షులు పి.రామక్రిష్ణారెడ్డి లయన్ సభ్యులు లయన్ రఘుపతి ప్రభాకర్ రెడ్డి, శ్రీ ధర్ రెడ్డి,సతీశ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ గంథాని శ్రీనివాస్, ఇంటర్నేషనల్ ఏరియా లీడర్ లయన్ జి.బాబూర రావు, డిస్ట్రిక్ట్ లయన్ బాధ్యులు లయన్ అమర్ నాథ్ రావ్, నర్సింహా రాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

భారతినగర్ డివిజన్లో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-రామచంద్రాపురం

భారతినగర్ డివిజన్ మ్యాక్ సొసైటీలోగల దుర్గబాయి మహిళా మండలి మరియు ఎక్స్ కౌన్సిలర్ నాగమణి ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సతీమణి యాదమ్మ, భారతినగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు ముగ్గుల పోటీలో తమ ప్రతిభను చాటుకున్నారు. గెలుపొందిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించారు. సంక్రాంతి పండుగ విశిష్టతను ప్రతిబింబించేలా ఆకర్షణీయంగా ముగ్గులు వేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సింధు మాట్లాడుతూ.. తెలుగువారి పెద్దపండుగ అయిన సంక్రాంతి సంప్రదాయాలను కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. ఈ కార్యక్ర మానికి దుర్గాభాయి మహిళ మండలి ప్రెసిడెంట్ కళ్యాణి, ఎక్స్ కౌన్సిలర్ నాగమణి, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, రాణి, శ్రీలత, స్వర్ణలత, లక్ష్మిమమత, డివిజన్ మహిళలు పాల్గొన్నారు.

నేడు అంగారక చతుర్థి..

నవతెలంగాణ-న్యాల్‌కల్

రేజింతల్ సిద్ధి వినాయక ఆలయంలో ప్రతినెలా పౌర్ణమి తర్వాత చతుర్థి నిర్వహిస్తారు. అయితే మంగళవారం రోజున నిర్వహించే అంగారిక చతుర్థికి ప్రత్యేకత ఉంది. ఈరోజు సిద్ధి వినాయకుడి ప్రత్యేక రోజు అని భక్తులు నమ్ముతుంటారు. దీంతో అధిక సంఖ్యలో సందర్శకులు ఆలయానికి వస్తుంటారు. కాగా నేడు అంగారక చతుర్థి కావడంతో.. ఆలయంలో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా



సీఐ నోముల వెంకటేష్, ఎస్సై వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో పోలీసుల భద్రతా చర్యలు చేపట్టారు.

ఏఎంసీ చైర్మెన్ పదవి ఏమైనట్టు

ఏండ్ల నుంచి ఖాళీగా ఉంటున్న కుర్చీ

- పోటీ ఉన్నదని గతంలో జాప్యం
- ఎస్సీ రిజర్వ్‌డ్ కావడంతోనే కాలయాలపన
- పలువురి దళితుల ఆరోపణ

నవతెలంగాణ-కొండాపూర్

దళితులకు సంబంధించిన కార్పొరేషన్ పదవల్లో అభ్యర్థి ఎంపిక ఏండ్లు గడిచినా శూన్యంగానే ఉంటుంది. ఏదో ఒక కారణాలు చెబుతూ పదవుల కేటాయింపులో జాప్యం చేస్తున్నారు. కొందరు దళజత ప్రజాప్రతినిధులు ఉన్నప్ప టి కీ.. పదవుల విషయాన్ని అగ్రనాయకుల దృష్టికి తీసుకు పో యే ప్రయత్నం చేయట్లేదు. దీంతో దళితులకు సంబంధి ంచిన కార్పొరేషన్ పదవులు ఏండ్లుగా భర్తీకి నోచుకోవడం లేదు.

సదాశివపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ పదవి ఏడాదిన్నరగా ఖాళీగానే ఉంటున్నది. అధికార పార్టీలో దళిత ప్రజాప్రతినిధులు ఉన్నపటికీ.. ఏఎంసీ పదవినీ మాత్రం భర్తీ చేయలేకపోతున్నారు. పార్టీలో



దళితుల మధ్య తీవ్ర పోటీ ఉన్నదనే సాకుతో గతంలో కొన్ని రోజులు కాలయాపన చేశారు. అటు పిమ్మట దాని ఊసే మరిచారు. అయితే సదాశివపేట్ ఏఎంసీ చైర్మెన్ పదవి ఎస్సీ రిజర్వ్‌డ్ కావడంతో చైర్మెన్‌తోపాటు పాలకవర్గాన్ని కూడా నియమించడం లేదని స్థానికులు కొందరు ఆరోపిస్తున్నారు. రాష్ట్రంలో రాజకీయం వేడెక్కిన తరుణంలో అసలు ఈ పదవినీ పట్టించుకునే వారు ఉంటారా? లేక అలా ఖాళీగానే ఉంటుందా అనే అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.. ఏఎంసీ పదవులను భర్తీ చేయాలని కోరుతున్నారు.

గణితంలో కిటుకు సూత్రాలు తెలిస్తే సులభమే




నవతెలంగాణ-టేక్మాల్

గణితంలో ఉన్న చిన్న కిటుకు సూత్రాలు తెలిస్తే సులభమేనని గణిత అష్టావధాని చంద్రయ్య అన్నారు. సోమవారం ధనురా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ఒకరోజు గణిత అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు నేర్చుకోవాలని తపన ఉంటే, విద్యార్థులు గణితాన్ని సులభంగా నేర్చుకోవచ్చన్నారు. గణిత ఇంద్రజాలం, అంకెల గారడి, చతురతి, ఓరల్, క్యాలిక్యులేటర్‌పై, మెథడ్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవయ్య, ఉపాధ్యాయులు కిరణ్ లత, ప్రభాకర్, శ్రవణ్, రమేష్ గౌడ్, నస్రుద్ బేగం లు ఉన్నారు.

నవతెలంగాణ 3

మెదక్



మంగళవారం 10 జనవరి 2023

ఎంపీకి కృతజ్ఞతలు తెలిపిన టెలిగ్రామ్ బోర్డు మెంబర్



నవతెలంగాణ-చేగుంట

చేగుంట పట్టణానికి చెందిన సోమ సత్యనారాయణ మెదక్ జిల్లా టెలికాంబోర్డు మెంబర్‌గా ఎన్నికయ్యారు. శనివారం హైవే రోడ్డు హంస డాబా వద్ద మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఎన్నికైన సర్టిఫికెట్‌ను అందజేశారు. అనంతరం ఎంపీని శాలువాతో సన్మానించి, తమ మీద నమ్మకం ఉంచి జిల్లా టెలికం బోర్డు మెంబర్ ఇచ్చినందుకు సోమ సత్యనారాయణ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాసుల శ్రీనివాస్, రెడ్డిపల్లి పీఏసీఎస్ చైర్మన్ మేకల పరమేష్, సీనియర్ నాయకులు ఆలీ, శ్రీనివాస్, నార్సింగ్ మాజీ ఎంపీటీసీ ఆకుల మల్లేశం, మాజీ టెలికాం బోర్డు మెంబర్ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

వరి పంట పొలాలను పరిశీలించిన ఎంఏఓ



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలో వరి పంటను మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్ సోమవారం సందర్శించారు. అనంతరం నాట్లు వేసిన రైతు పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యాసంగి సీజన్‌లో వరి పంటలో కాండం తొలుచు పురుగు (మొగి పురుగు) ఉధృతి అక్కడక్కడ గమనించారు. వరి పైర్లు కొన్నిచోట్ల నారుమడి దశలోనూ, మరికొన్ని ప్రాంతాల్లో పిలకదశలోనూ ఉన్నాయన్నారు. గత వారం రోజులుగా కాండం తొలిచే పురుగు రెక్కల పురుగులు, గ్రుడ్ల సముదాయాలు అక్కడక్కడ గమనించారు. గత రెండు సంవత్సరాలతో పోలిస్తే ఈ సంవత్సరం పిలకదశలో కాండం తొలిచే పురుగు ఉధృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. కాబట్టి వీటి నివారణకు పురుగు ఉధృతిని గమనించడానికి దీపపు ఎరను, సోలార్ దీపపు ఎర లేదా లింగాకర్షక బుట్టలను అమర్చుకొని రెక్కలు పురుగులపై నిఘా పెట్టాలి, పిలకదశలో ఎకరాకు 3 లింగాకర్షక బట్టలు పెట్టి అందులో వారానికి బుట్టకు 25-30 పురుగులు పడినప్పుడు తప్పనిసరిగా సస్యరక్షణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి అశోక్ రెడ్డి, వీఆర్ఏ శ్రీనివాస్, రైతులు భూదయ్యలు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పనుల పరిశీలన

పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు
విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలోని మంగళపర్తి కుకునూర్ గ్రామాల్లో ఉన్నత పాఠశాలను సోమవారం విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ ఉషారాణి మెదక్ జిల్లా డీఈఓ రమేష్ కుమార్‌లతో కలిసి పాఠశాలలను సందర్శించారు. మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేక తరగతులు, వార్షిక పరీక్షల గురించి మాట్లాడడం జరిగింది. విద్యార్థులకు విలువైన సూచనలను ఇస్తూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. గతంలో వచ్చిన ఫలితాలను పరిశీలించి గుర్తుచేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం కూడా మెరుగైన ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాగౌడ్, శివంపేట ఎంఈఓ బుచ్చియా నాయక్, నోడల్ అధికారి సాంబయ్య పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలో తలపెట్టిన రోడ్డు విస్తరణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. రోడ్డు విస్తరణ పనులను గుత్తేదారు ప్రారంభించడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రారంభానికే పరిమితమవకుండా త్వరితగతిన రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. విస్తరణ పనులను పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది పర్యవేక్షించారు.

వేముల శ్రీ వేమనకు జాతీయస్థాయి సేవా పురస్కారం



నవతెలంగాణ-సిద్దిపేట

జీసీఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 192వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కరీంనగర్‌లోని ఫిలిం భవన్‌లో సిద్దిపేటకు చెందిన కవి, రచయిత, మణిపూసల వేమన బిరుదాంకితులు చరణ్ సాయి దాస్‌కు జాతీయ సేవా పురస్కారం ఇండియన్ ఐకాన్ అవార్డు- 2023 ను నిర్వాహకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు వీ.ఆర్. శ్రీనివాస్ రాజు, జయశ్రీ, కృష్ణవేణి, వెంకటేష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-సిద్దిపేట

కాలనీలో ఏ సమస్యలు ఉన్నా మంత్రి హరీశ్ రావు సహకారంతో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు సహాయంతో సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని 18 వార్డు బీఆర్ఎస్ నాయకులు అడ్డగట్ల శేఖర్, అడ్డ గట్ల అంజిలు తెలిపారు. సోమవారం వార్డులో వారు తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడి కేంద్రాన్ని పరిశీలించారు.

అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలి

నవతెలంగాణ-నంగునూరు

విద్యార్థులు అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని నీటిపారుదల శాఖ విశ్రాంత సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ వీరభద్రయ్య అన్నారు. సోమవారం నంగునూరు మండలంలోని మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలలోని ఎస్సెస్సీ విద్యార్థులకు తన స్వంత ఖర్చులతో స్టడీ మెటీరియల్ అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దారం నాగేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చదువుకోవడానికి పేదరికం అడ్డంకి కాదని చెప్పారు. అవకాశాలను అందిపుచ్చుకుని జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, సమ్మయ్య, ప్రసన్న రాజ్యలక్ష్మి, దరిపల్లి ఎల్లం, సీహెచ్ రమేశ్, మంజుల, తడకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు ద్వారా రూ.65 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ

- కేసీఆర్ నియోజకవర్గంలో ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టం
- రైతులకు పెట్టుబడి సహాయంగా రైతుబంధు
- రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు సోమవారం తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ శివారులో రూ.4.98 కోట్ల వ్యయంతో నిర్మించిన వ్యవసాయ గ్రీన్ మార్కెట్ యార్డును సోమవారం మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల ఖాతాల్లో రూ.65 వేల కోట్లను జమ చేశారన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పాలిస్తున్న రాష్ట్రాల్లో కూడా చేపట్టని రైతు సంక్షేమ పథకాలను రాష్ట్రంలో చేపడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి గజ్వేల్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించడంతో గజ్వేల్ రూపురేఖలు మారాయన్నారు. రైతులు పండించే పంటకు సరైన మార్కెట్ లేని పరిస్థితులలో నేడు మూడు మార్కెట్‌లు నిర్మించుకున్నామన్నారు. రైతుల శ్రేయస్సుకు ప్రభుత్వం అహర్నిశలు శ్రమిస్తున్నదన్నారు. ఉచిత కరెంటు, సాగునీరు అందించడంతో పాటు పెట్టుబడి సాయంగా రైతుబంధు, రైతు భీమా ఇస్తున్నామన్నారు. రైతు బంధు ద్వారా రాష్ట్రంలో రూ.65 వేల కోట్లు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. రైతు చనిపోతే రైతు బీమా ద్వారా రూ.5 లక్షల చొప్పున ఇప్పటివరకు 98 వేల మంది రైతుల కుటుంబాలకు రైతు భీమా అందించామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా నీరు అందిస్తున్నామని, ఎండాకాలంలో కూడా హల్దీ వాగు చెక్ డ్యామ్‌లపై నుంచి మత్తడి దూకుతున్నదన్నారు. కరోనా కష్టకాలంలో కూడా ఉద్యోగుల, ఎమ్మెల్యేల, జీతాలు ఆపి రైతులకు రైతుబంధు వేశామన్నారు. వృద్ధులకు ఆసరా పింఛన్లు, పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి అందిస్తున్నామని మంత్రి తెలిపారు. గత 13 సంవత్సరాల నుంచి పెండింగులో ఉన్న జీడిపల్లి, కాళ్ళ కల్, కుచారం, ముప్పిరెడ్డి పల్లి గ్రామ భూ నిర్వాసితులకు 374 ఇళ్ల పట్టాలు అందజేశారు. అనంతరం తూప్రాన్ మున్సిపాలిటీలో రూ.22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సి.సి.రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సీ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గడ ప్రత్యేక అధికారి ముత్యం రెడ్డి, హేమలత శేఖర్ గౌడ్, జిల్లా కలెక్టర్ హరీష్, అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్, ఆర్డిఓ శ్యాం ప్రకాష్, ఉమ్మడి మండలాల పిఏసిఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ బొంది రాఘవేందర్ గౌడ్, రాష్ట్ర సర్పంచుల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్కుల్ మహిపాల్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి, మార్కెట్ కమిటీ డీఈ మాధవరెడ్డి, కాంట్రాక్టర్ లక్ష్మణరావులతో పాటు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



నవతెలంగాణ-టేక్మాల్

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామ శివారులో మంగళవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. మెదక్ జిల్లా టేక్మాల్ మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని భీమ్లా తాండకు చెందిన, పాత్లోత్ ధర్మ (45) తండాకు కారులో బయలుదేరగా చెరువు కట్ట మీద నుంచి కిందికి పొలాల్లోకి కారు దూసుకుపోయింది. కారు నడుపుతున్న ధర్మతో పాటు కారు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలుసుకున్న గిరిజనులు గ్రామ సర్పంచ్ లచ్చ గౌడ్ సంఘటన స్థలానికి చేరుకొని పోలీసులకు సమాచారాన్ని అందించారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి, క్లూస్ టీం స్నిపర్ డాగ్, తెప్పించి తనిఖీలు నిర్వహించారు. వివరాలు సేకరించిన తర్వాత నివేదిక అందజేస్తామని తెలిపారు.





హత్య అంటున్న భార్య నీల

ఐదవ తేదీన తన భర్త ధర్మ మిత్రులతో కలిసి, తీర్థయాత్రలకు బయలుదేరి వెళ్లారని, మంగళవారం ఉదయం మృతి చెందిన తీరు పలు అనుమానాలకు దారితీస్తుందని మృతురాలి భార్య నీల తెలిపారు. తన భర్తకు శత్రువులెవరు లేరన్నారు. మాకు ముగ్గురు సంతానమని, ఇద్దరు కూతుర్లు ఒక కొడుకు ఉన్నారని, పిల్లల చదువుల నిమిత్తం ఉత్తర ప్రదేశ్ లో ఉంటున్నారని, సాఫీగా సాగుతున్న తమ కుటుంబం తన భర్త మృతితో అనాధలమయ్యామన్నారు. తన భర్త ఇంతకుముందు ప్రభుత్వ ఉద్యోగం టీచర్‌గా పని చేశాడన్నారు. ప్రస్తుతం తెలంగాణ సెక్రెటరియట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. తన భర్త మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని పేర్కొన్నారు.

సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని సంఘటన స్థలానికి చేరుకొని, మృతునికి సంబంధించిన వివరాలను కుటుంబ సభ్యులను, అల్లాదుర్గ సిఐ జార్జిని అడిగి తెలుసుకున్నారు. ధర్మ మృతి అనుమానస్పదంగా ఉందని కారు పడిన తీరు వివాదాస్పదంగా ఉందని, ఆమె వెల్లడించారు. శవ పంచానామా నిర్వహించిన అనంతరం పోస్టుమార్టం నివేదిక రాగానే నిజ నిర్ధారణ నిర్ధారించి దోషులను కఠినంగా శిక్షిస్తామని తెలిపారు.

ప్రజాస్వామ్య దేశమా పోలీసుల రాజ్యామా..?

- ఎస్సై కానిస్టేబుల్ జాబ్స్ ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్





నవతెలంగాణ-మెదక్ టౌన్

ఎస్సై కానిస్టేబుల్ జాబ్స్‌కి ప్రిపేర్ అవుతున్న అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని ప్రగతి భవన్ ముట్టడిలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, లెఫ్ట్ విద్యార్థి సంఘాల నాయకులను పిడిగుద్దులు గుద్ది అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మెదక్ జిల్లాలో సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు జగన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రవీణ్‌ల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ రన్నింగ్‌లో క్వాలిఫై అయిన పోలీసు అభ్యర్థులందరికి మెయిన్స్ అర్హత కల్పించాలని కోరుతూ గత రెండు నెలలు నుంచి ఆందోళన చేస్తున్న ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సోమవారం విద్యార్థి, యువజన సంఘాలు ఛలో ప్రగతిభవన్ కార్యక్రమానికి పిలుపు నివ్వడం జరిగిందన్నారు. అర్ధరాత్రి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకత్వాన్ని అక్రమంగా హైదరాబాద్ రాకుండా ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. పాత పద్ధతులలో ఈవెంట్స్ నిర్వహించకపోవడం, రన్నింగ్ క్వాలిఫై అయినా ప్రధాన పరీక్షకు అనుమతించక పోవడంలాంటి చర్యల వల్లన చాలా మంది నిరుద్యోగులు తమ జీవితాలను నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మంచిర్యాల జిల్లాలో పుప్పాల రవికుమార్ అనే అభ్యర్థి ఆత్మహత్య చేసుకుని చనిపోయారు. తక్షణమే రాష్ట్ర హెంమంత్రి, పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్, డిజిపి తక్షణమే అభ్యర్థులతో చర్చలు జరిపి వారికి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందని ఆయన అన్నారు. అక్రమంగా రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన విద్యార్థి నాయకులను, ప్రగతి భవన్ ముట్టడిలో అరెస్ట్ అయిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య దేశంలాగా పోలీసులు వ్యవహరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం లాగా వ్యవహరించడం లేదని ఆయన మండిపడ్డారు. కావున కొత్త కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్. సభ్యులు హరి, విష్ణు, రాజు, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

మైనార్టీల అభివృద్ధి కోసం నిధులు మంజూరు

- ఎమ్మెల్యే మదన్ రెడ్డికి శాలువాలతో సన్మానం



నవతెలంగాణ-వెల్దుర్తి

మైనార్టీల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాదులో ఎమ్మెల్యే మదన్ రెడ్డి స్వగృహంలో వెల్దుర్తికి చెందిన ముస్లిం సోదరులు కలిసి సన్మానించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వెల్ఫేర్ బోర్డు నుంచి వెల్దుర్తి మండలంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.49 లక్షలు మంజూరు అయ్యాయని అన్నారు. ముస్లిం మైనార్టీ సామాజిక భవన నిర్మాణానికి రూ. 5 లక్షలు, సయ్యద్ కమల్ దర్గా ప్రహరిగోడ నిర్మాణానికి రూ.6 లక్షలు, ముస్లిం ఖబ్రాస్థానం ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.10 లక్షలు హజరత్ జిందాషా మదర్ దర్గా ప్రహరి గోడ నిర్మాణానికి రూ.6 లక్షలు, అంగడిపేటలో కబ్రాస్తాన్ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.8 లక్షలు, ఎంపీడీవో కార్యాలయం ముందు గల కబ్రాస్థాన్ పరారీ గోడ నిర్మాణానికి రూ.8 లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. మండల పరిధిలో కుక్కునూరు గ్రామంలో దర్గా ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.6 లక్షలు మంజూరు అయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, మైనార్టీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి జమ్లా నాయక్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఆముద ఆంజనేయులు, మండల నాయకులు ఇంద్రారెడ్డి, వెల్దుర్తి ముస్లింలు కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ నాయకులు ఎంఏ రషీద్ నజీర్ కలీం కాజా నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

మేమిచ్చేది ఆసరా..ప్రభుత్వమిచ్చేది భరోసా

- ఫార్మర్ ఫస్ట్ పౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్
- గుండారంలో మృతుని కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సహాయం



నవతెలంగాణ-బెజ్జంకి

ఫార్మర్స్ ఫస్ట్ పౌండేషన్ ఆధ్వర్యంలో అందించే సహాయం కౌలు రైతుల మృతుల కుటుంబాలకు కొంతమేరకే ఆసరాగా నిలుస్తుందని.. ప్రభుత్వమిచ్చే సహాయం వారి జీవితాలకు భరోసాగా నిలుస్తాయని ఫార్మర్స్ ఫస్ట్ పౌండేషన్ చైర్మన్ చక్రధర్ గౌడ్ అన్నారు. మండల పరిదిలోని గుండారం గ్రామానికి చెందిన గోపగోని శ్రీనివాస్ గౌడ్ గత రెండేండ్ల క్రితం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా, సోమవారం ఫార్మర్స్ ఫస్ట్ పౌండేషన్ అధ్వర్యంలో రూ.లక్ష చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు చక్రధర్ గౌడ్ ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ మాట్లాడుతూ ఫార్మర్స్ ఫస్ట్ పౌండేషన్ ఆధ్వర్యంలో కౌలు రైతుల కుటుంబాలకు తోచినంత సహాయమందజేస్తూ ఆసరాగా నిలుస్తున్నామని సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధికి వినియోగించుకోవాలన్నారు. కౌలు రైతులను ప్రభుత్వాలు విస్మరించడం వల్ల ఆత్మహత్యలకు పాల్పడుతూ మృతి చెందుతున్నారని ఆసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం కౌలు రైతులపై వివక్షను వీడి పట్టా రైతులకందించే పథకాలను వర్తింపజేయాలని సూచించారు. ఆర్థిక సహాయమందజేసిన చక్రధర్ గౌడ్‌కు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యాహబ్‌ల వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయాలి

బాలికల హబ్ వద్ద షీ టీం ఏర్పాటు చేయాలి
సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఎస్ .రంగారెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన విద్యాహబ్‌ల వద్ద విద్యార్థుల ప్రాణాలు ప్రమాదంలోకి పొంచి ఉన్నాయని గజ్వేల్ మండల సీపీఐ (ఎం) కార్యదర్శి ఎస్. రంగారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల వయసు నుంచి 20 ఏళ్ల వయసు వరకు గల ఆరవ తరగతి నుంచి పీజీ చదివే విద్యార్థిని, విద్యార్థులు సుమారు 2000 మంది పైగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు సాయంత్రం నాలుగు గంటల నుండి 6 గంటల వరకు రద్దీగా ఉండే ఈ రోడ్డు ఆర్ అండ్ ఆర్ కాలనీ రావడంతో మరింత రద్దీ పెరిగిందన్నారు. దీంతో నిరంతరం రాకపోకల వాహనాలు ఆటోలు బైకులు కార్ల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందన్నారు. గతంలో నిత్యం ప్రమాదాలు జరిగేవి తాజాగా రోడ్డు మరింతగా నిర్మించడం వల్ల ప్రమాదాల సంఖ్య పెరుగుతుందన్నారు. విద్యార్థులు ఇండ్లకు వెళ్ళేటప్పుడు, ఇంటి నుండి ఉదయం కళాశాలకు పాఠశాలకు వచ్చేటప్పుడు సంబంధం లేని విద్యార్థులు కూడా రావడం, బైక్ లను స్పీడ్ గా తోలడంతో విద్యార్థిని విద్యార్థులు భయాందోళనకు చెందుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఉదయం సాయంత్రం షీ టీమ్‌లను అందుబాటులో ఉంచాలని, బైక్ రేసును నివారించాలన్నారు. బైక్ రేస్ తో వస్తున్న యువకులు చాలా చోట్ల బాలికలను అడ్డగిస్తున్నారన్నారు. ఈ విషయంలో పోలీసులు దృష్టి పెట్టాలన్నారు. విద్యా హబ్‌ల వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా, నిర్మాణం జరుగుతున్న సందర్భంలో కాంట్రాక్టర్ దృష్టికి తీసుకువెళ్లినా తమకు సంబంధం లేదని కొట్టిపారేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



ప్రజావాణికి 3 దరఖాస్తులు



నవతెలంగాణ-సిద్దిపేట

పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ప్రజావాణికి మొత్తం 3 దరఖాస్తులు వచ్చాయి. అందులో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ 1, రెవెన్యూ 1, టౌన్ ప్లానింగ్ 1 దరఖాస్తు వచ్చినట్లు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీనివాస్ రెడ్డి, మహేష్, అన్వేష్ రెడ్డి, రంజిత్, యాదగిరి, సతీష్, వనిత, దేవరాజ్, కిష్టయ్య పాల్గొన్నారు.

పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం



నవతెలంగాణ-సిద్దిపేట

వాసవి క్లబ్, యూత్ క్లబ్ ఆధ్వర్యంలో యాద సువిష్ణ పుట్టినరోజు సందర్భంగా ప్రభుత్వ హాస్పిటల్‌లో రోగుల సహాయకులు 200 మందికి అన్నదానం నిర్వహించినట్లు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ యాద శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి, రీజియన్ చైర్ పర్సన్ పుల్లూరి శివకుమార్, అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, అర్వపల్లి హరికిరణ్, సెక్రటరీ చకిలం రవి, పి ఆర్ ఓ అయిత శంకర్, యాద వాసవి, యాద సువిష్ణ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడా రంగంలో రాణించాలి



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

యువత క్రీడా రంగాలలో రాణించాలని హుస్నాబాద్ ఎస్ ఐ శ్రీధర్ అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలంలోని గాంధీనగర్ లో గాంధీనగర్ ప్రీమియం లీగ్ (జి పి ఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రికెట్ ఆడటం కోసం ఎంతో ఉత్సాహన్ని చూపుతున్నారన్నారు. క్రికెట్ కాకుండా అన్ని క్రీడ రంగాలలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుంద్ర భారతి జనార్ధన్, ఉప సర్పంచ్ రాంబాబు, పంచాయతీ కార్యదర్శి హారిక, ఫీల్డ్ అసిస్టెంట్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి



నవతెలంగాణ-కోహెడ

ఉపాధ్యాయుల బదిలీ, పదోన్నతుల షెడ్యూల్‌ను ప్రభుత్వం విడుదల చేయాలని మండల డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు అన్నారు. సోమవారం మండలంలోని తంగళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సర్పంచ్ పాముసాగేశ్వరి శ్రీకాంత్ చేతులమీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, చిన్నారుల భవిష్యత్తు మీపై ఆధారపడి ఉందని, విద్య బుద్ధులు నేర్పి ఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షకార్యదర్శులు రవీందర్‌రెడ్డి, సత్తయ్య, జిల్లా బాధ్యులు బాలయ్య సత్యనారాయణ, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సరళ,ఎస్ఎంసీ చైర్మన్ సంపత్, ఉపాధ్యాయులు అశోక్, లతీఫ్, శైలజ, రాజ్‌కుమార్, ఇంద్రసేనారెడ్డి, మహ్మద్ అబ్దుల్ పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు లేక రవాణారంగ కార్మికులకు ఇబ్బందులు

- రవాణా రంగ కార్మికుల సమస్యల పరిష్కరించాలని తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో సంఘర్షణ యాత్ర
- నేడు సిద్దిపేటకు చేరుకోనున్న యాత్ర
- ఆర్టీసీని పరిరక్షించాలి

నవ తెలంగాణ-సిద్దిపేట

రవాణా రంగం లేకుంటే అభివృద్ధి ఎక్కడా జరగదు. ప్రాంతాల మధ్య దూరం తగ్గినప్పుడు ప్రజలు తమ అవసరాలు తీర్చుకొని అభివృద్ధి చెందుతారు. అలాంటి రవాణా రంగంలో కీలకంగా పనిచేసేవారు కార్మికులు. ఈ రంగంలో పనిచేసే కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయకపోవడంతో కార్మికులు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో సుమారు 20 లక్షల మందిపైగా కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారు. సిద్దిపేట జిల్లా లో సుమారు 15 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారికి ఎలాంటి భద్రత లేదని , వారికి భద్రత కోసం సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి రవాణా రంగ కార్మికులను ఆదుకోవాలని, ఆర్టీసీని పరిరక్షించాలని కోరుతూ జనవరి 3న ఖమ్మం నుండి తెలంగాణ పబ్లిక్, ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) ఆధ్వర్యంలో చేపట్టిన సంఘర్షణ యాత్ర నేటి సాయంత్రం సిద్దిపేటకు చేరుకుంటుంది. 11 న యాత్ర సిద్దిపేట నుండి గజ్వేల్ మీదుగా సంగారెడ్డికి చేరుకొని, ముగింపు సభను నిర్వహిస్తారు.

కార్మికుల సమస్యలు.. వారి డిమాండ్స్

యువత ఉన్నత చదువులు చదివి, ఉద్యోగాలు దొరకక ఆటో, టాక్సీ, గూడ్స్, స్కూల్ బస్సులు, లారీలు, ప్రైవేట్ బస్సులు, ఆర్టీసి రంగాల్లో స్వయం ఉపాధి పొందుతూ జీవం సాగిస్తున్నారు. వీరికి ప్రభుత్వాలు ఎలాంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదు. ప్రమాదాలు జరిగినప్పుడు నష్టపరిహారాలు అందించడం లేదు. రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టిసి ని పరిరక్షించాలని, మోటార్ వాహన చట్టం 2019 లో సవరణలు చేయాలని, కేరళ రాష్ట్రంలో మాదిరి సవారీ యాప్ తరహా యాప్ ను దేశవ్యాప్తంగా తీసుకురావాలని, ఆర్టీసీ కార్మికోద్యమం పై ఆంక్షలు ఎత్తివేయాలని, పెట్రోల్ , డీజిల్ , గ్యాస్ ధరలు తగ్గించాలని, పెంచిన ఓవర్ లోడ్ పెనాల్టీలు తగ్గించాలని, హైవేలపై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ల ఎత్తును తగ్గించాలని, కార్మికులు కోరిన చోట అడ్డాలు ఏర్పాటు, పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చెయ్యాలని, ప్రమాద బీమా సౌకర్యం రూ . 10 లక్షలు, అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని, ఈ ఎస్ ఐ, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ తో యాత్ర చేస్తున్నారు.

రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి, జిల్లాలో సుమారు 15 వేల మంది కి పైగా పనిచేస్తున్న ఈ రవాణారంగ కార్మికులకు సంక్షేమ బోర్డు లేక వీరు చిన్న ప్రమాదం జరిగి గాయపడినా, అంగవైకల్యులైనా, అనారోగ్యంపాలైనా ఎటువంటి సహాయం అందదు. పని లేక, ఆదాయం ఉండక, కానీ ఖర్చులు అధికంగా ఉంటాయి . ప్రైవేటు అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవలసి వస్తున్నది. ఆ అప్పులు తీర్చలేక జీవితకాలమంతా ఇబ్బందులు పడుతున్నారు. ఏఐఆర్ టి డబ్ల్యుఎఫ్ ఆలిండియా కమిటీ 2006లో ప్రధానికి ఇచ్చిన విపతి పత్రం మేరకు, వి.వి. గిరి నేషనల్ ఇన్స్టిట్యూట్ సంస్థ రవాణారంగ కార్మికుల కోసం అధ్యయనం చేసి 1,200 పేజీల నివేదికను 2007 లోనే ప్రభుత్వానికి నివేదిస్తూ, దేశవ్యాప్త సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఆవసరమైన నిధులను ఎలా సమీకరించవచ్చో కూడా సూచించింది. 15 సంవత్సరాలు గడిచినా నేటికీ ఆ నివేదిక అమలుకు నోచుకోలేదు. ప్రభుత్వం వెంటనే స్పందించి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి.

– పబ్లిక్, ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్

మోటారు వాహన చట్టం-2019ను సవరించాలి



రాజ్యాంగం ప్రకారం రవాణా అనేది రాష్ట్రాల పరిధిలోది. కేంద్ర ప్రభుత్వం ఎం.వి. యాక్ట్ - 2019ను తీసుకువచ్చి మొత్తం రవాణారంగాన్ని తన పరిధిలోకి తీసుకుంటున్నది. ఇప్పటివరకు పర్మిట్ ఇచ్చేది రాష్ట్ర ప్రభుత్వాలే. పర్మిట్స్‌ను సరళతరం చేస్తామని కేంద్రం ప్రకటించి, అలా సరళీకరణ చేయడం వల్ల ప్రమాదాల రేటు తగ్గకపోగా పెరుగుతుంది. కాలుష్యం పెరుగుతుంది, ట్రాఫిక్ జామ్ మరింతగా పెరుగుతాయి, ఇది సమాజానికి మరింత హాని చేస్తుంది. పెనాల్టీలను , పనిష్మెంట్లను విపరీతంగా పెంచడం ద్వారా ప్రమాదాలను తగ్గిస్తామని చెప్పడం మరో బూటకము, నిజానికి నిబంధనలను అతిక్రమించిన వ్యక్తి , తన తప్పును తెలుసుకొని సరిచేసుకునే విధంగా పనిష్మెంట్లు ఉండాలి, కానీ ఫైన్లు , పెనాల్టీలు పెంచడం ద్వార సాధారణ వాహన యజమాని, కార్మికుడు భరించలేనంత స్థాయిలో ఉన్నాయి. ఈ చట్టసవరణ ద్వారా వీరు భారతదేశంలో కార్మికులను దోచుకుంటున్నారు. మోటారు వాహన చట్టం - 2019 ని సవరించాలి.

– గోపాలస్వామి, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి



కాంగ్రెస్ ధర్నాలో పాల్గొన్న సంజీవ రెడ్డి

నవతెలంగాణ-నారాయణఖేడ్

గ్రామ సర్పంచులపై ప్రభుత్వాల తీరును నిరసిస్తూ టీపీసీసీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద జరుగుతున్న ధర్నాలో టీపీసీసీ ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్పంచ్‌లకు నేరుగా ఇవ్వాల్సిన నిధులను కూడా రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తూ.. సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణమవుతున్నదని ఆరోపించారు. ఇది సరైన పద్ధతి కాదని.. వారికి కేటాయించిన నిధులను పక్కదారి పట్టించొద్దన్నారు. కాగా ఈ ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ కండ్లు తెరిపించాలని పిలుపునిచ్చారు. సోమవారం జరిగిన ధర్నాలో సర్పంచ్‌లు బ్రహ్మానందారెడ్డి, అనిల్ పాటిల్, యేశాప్ప, కాషయ్య, రాంచేందర్, పల్లవి పరుశరామ్, ప్రభాకర్ రెడ్డి, లక్ష్మి నారాయణ ముదిరాజ్, బీమ్ రావ్ పాటిల్, గుండెరావ్ పాటిల్, యూత్ నాయకులు జైపాల్‌రెడ్డి, జయందర్, కట్ట శంకర్, ప్రవీణ్ పాటిల్, తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఎంపీపీ సాయం

నవతెలంగాణ-జిన్నారం

మండలంలో గల ఊట్ల గ్రామంలోని ఓ పేద కుటుంబానికి చెందిన యువకుడు జుర్రు మైపాల్ యాదవ్ అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందాడు. కాగా మృతుని కుటుంబాన్ని జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్ సోమవారం పరామర్శించి.. రూ.5000 ఆర్థిక సాయం అందించారు. వైస్ ఎంపీపీ గంగు రమేష్, ఉపసర్పంచ్ జింకల రవి,మహేందర్, రాములు సాయిలు, ఆనంద్, మధు, సాయి, శీను, పాండరయ్య, ప్రదీప్, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతుబంధు డబ్బులు ఇస్తలేరు

నవతెలంగాణ-కోహీర్

గత నెల 28వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో రైతుబంధు నగదును ప్రభుత్వం జమ చేసింది. అయితే బ్యాంకు అధికారులు రైతుబంధు డబ్బులు ఇవ్వకుండా తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పలు గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని బిలాల్‌పూర్ గ్రామంలో గల ఏపీజీ వీబీ బ్యాంకులో.. క్రాప్‌లోన్ కింద రైతులు తీసుకున్న వారి రైతుబంధు డబ్బులు నిలిపివేశారని రైతులు వాపోతున్నారు. లోన్ రెన్యూవల్ చేస్తేనే డబ్బులు ఇస్తామని తేల్చి చెప్పారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మాత్రం పెట్టుబడి సాయం కింద ఇస్తే.. ఆ డబ్బులు క్రాప్‌లోన్ కింద ఎలా పట్టుకుం టారని ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రైతుబంధు కింద జమ అయిన డబ్బులను వెంటనే ఇప్పించే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

కంటి వెలుగుపై నేడు జిన్నారంలో అవగాహనా శిబిరం

నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అధ్యక్షులు దమ్మగౌని రవీందర్‌గౌడ్ అధ్యక్షతన నేడు (మంగళవారం) కంటి వెలుగు పరీక్షలపై అవగాహనా శిబిరాన్ని నిర్వహించనున్నట్టు జిన్నారం ఎంపీడీవో ఏ. రాములు ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 18వ తేదీ నుండి వంద రోజులపాటు ప్రభుత్వం నిర్వహించతలపెట్టిన సార్వత్రిక కంటి పరీక్షలకు సంబంధించి పంచాయతీల వారీగా కార్యక్రమాల రూపకల్పన నిర్వహణ, సార్వత్రిక వయోజనులకు అవగాహన తదితర అంశాలపై ఈ శిబిరంలో పూర్తిస్థాయి అవగాహన కల్పిస్తారన్నారు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలన్నారు.

పులి కాదు.. అడవి జంతువుల ముద్రలు

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలో పులి సంచారిస్తున్నది అని గత రెండు రోజులుగా సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం అని జహీరాబాద్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఇనియత్ అలీ స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలకు స్పందించింది ఘటన స్థలానికి వెళ్ళి పరిసరాల అడుగుల ముద్రలను సేకరించి పరీక్షించామన్నారు. అయితే అది పులి కాలి ముద్రలు కాదని.. ఏదో అడవి జంతువు కాలి ముద్రలని నిర్ధారించారు. దీంతో స్థానికులు చుట్టూ ప్రక్కల గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

నా పొలం వద్ద పులిశబ్దం వచ్చింది..



పులి అడుగులు కాదని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ చెప్పినప్పటికీ.. పోల్కంపల్లికి చెందిన రైతు జనార్ధన్ గౌడ్ పులి శబ్దం విన్నట్టూ తెలిపారు. తన జమ, మామిడి, రేగు, తోటకు నీళ్ళ పెట్టేందుకు సోమవారం సాయంత్రం 6 గంటలు వెళ్లగా పులి శబ్దం వలే వినిపించిందన్నారు. దాంతో భయందోళనకు గురై తిరిగి ఇంటికి వచ్చినట్టు తెలిపారు.



సర్పంచులకు ఆత్మహత్యలే దిక్కా ?

నవతెలంగాణ-జిన్నారం

బంగారు తెలంగాణలో సర్పంచులకు ఆత్మహత్యలే దిక్కా అంటూ సొలక్పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ దగ్గర తలపెట్టిన ధర్నాలో పాల్గొని.. రేవంత్‌రెడ్డితో తెలంగాణ వ్యాప్తంగా సర్పంచుల సమస్యలను చర్చించినట్లు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. సర్పంచుల సమస్యలు తదితర అంశాలను రేవంత్‌రెడ్డి కూలంకషంగా అడిగి తెలుసుకున్నారన్నారు. ప్రభుత్వ నిధులు రాకపోవడంతో.. సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకోవాల్సిన దుస్థితి వచ్చిందని వాపోయారు. జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, దోమడుగు ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్, దాసరి శ్రీకాంత్ రెడ్డి, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం పై దృష్టి పెట్టాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజావాణిలో వివిధ సమస్యలకు సంబంధించి అంది న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించడంపై ఆయా శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజర్షి, వీరారెడ్డి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమస్యల సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నా మన్నారు. ప్రజావాణిలో ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పెట్టుకున్న అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో వివిధ శాఖలకు కేటాయించిన కౌంటర్లలో ప్రజలు ఆయా సమస్యలకు సంబంధించిన అర్జీలను సంబంధిత అధికారులకు అందించారు. అన్ని శాఖల అధికారులు ప్రజావాణిలో తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలు, పరిష్కరించినవి, పెండింగ్లో ఉన్న వివరాల ను సంబంధిత రిజిస్టర్లలో ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని సూచించారు. ప్రజావాణికి వివిధ సమస్యలపై 79 దరఖా స్తులు వచ్చాయని తెలిపారు. అందులో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించినవి కాగా,మిగిలినవి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, పింఛన్లు, స్వయం ఉపాధికి రుణం మంజూ రీ, ఉపాధి కల్పించాలని, తదితర అంశాలపై అర్జీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందిస్తాం



నవతెలంగాణ-అమీన్‌పూర్

జిల్లాలోని రైతులకు రెవెన్యూ సేవలు పారదర్శకంగా అందిస్తామని.. కాబట్టి రైతులు గ్రామాల్లో ఏర్పాటు చేసే రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ అన్నారు. సోమవారం అమీన్‌పూర్ మండల పరిధిలోని సుల్తాన్‌పూర్‌లో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాటాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నేరుగా మీసేవా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో తమ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకునే విధంగా అధికారులు, రెవెన్యూ సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. రైతులు ఎలాంటి దళారులను ఆశ్రయించొద్దన్నారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు, ఆన్లైన్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, సంగారెడ్డి ఆర్‌డిఓ నగేష్ గౌడ్, అమీన్‌పూర్ తహసీ ల్దార్ దశరథ, డిప్యూటీ తహసీల్దార్ బొమ్మ రాములు, స్థానిక సర్పంచ్ పట్నం నర్సమ్మ, దాయర సర్పంచ్ భాస్కర్‌గౌడ్, పాలకవర్గ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికుల పట్ల కేంద్రానికి చిన్నచూపు





నవతెలంగాణ-జోగిపేట, నారాయణఖేడ్, కల్హేర్

కేంద్ర ప్రభుత్వం రవాణా రంగ కార్మికులపై చిన్న చూపు చూస్తున్నదని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సాయిలు విమర్శించారు. సోమవారం సంగారెడ్డిలో ప్రారంభమైన రవాణా రంగ సంఘర్షణ జీపుజాత మొదటిరోజు సంగారెడ్డి, జోగిపేట, నారాయణఖేడ్, కల్హేర్ మండలాల్లో సాగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే రుణాలు ఇవ్వాలని, రవాణా రంగ కార్మికులను ఆదుకో వాలన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ సర్కార్ ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఆ హామీని నిలబెట్టుకోలేకపోయిందన్నారు. కరోనా విపత్తులో మోడీ సర్కార్ బడా పారిశ్రామికవేత్తలకు ఇరవై ఒక్క లక్షల వేల కోట్లు సబ్సిడీ ఇచ్చిందని, ఆ సమయంలో ప్రజలను సురక్షి తంగా ఇంటికి చేర్చిన రవాణా రంగ కార్మికులకు ఒక రూపా యి కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో కోటి మది, రాష్ట్రంలో 20 లక్షల మంది రమణారంగా కార్మికులు ఉన్నారన్నారు. ఆటో, డీసీఎం, ఇతను రవాణా రంగాలు తమ జీవనోపాధి కోసం ఫైనాన్స్ లు కట్టలేక అనేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారన్నారు. ఒకానొక దశలో వారి వాహనాలు అమ్ముకునే పరిస్థితికి ప్రభుత్వాలు తీసుకొచ్చా యన్నారు. పెట్రోల్ డీజిల్ ధరలను విపరీతంగా పెంచుతూ వారి నడ్డి విరుస్తున్నదన్నారు. రవాణా రంగ కార్మికులు తమ హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాల న్నారు. జెండాలు.. ఏజెండాలు పక్కనపెట్టి ఈనెల 11వ తేదీన సంగారెడ్డిలో జరిగే సభకు రవాణా రంగ కార్మికు లందరూ పెద్ద ఎత్తున హాజరుకావాలని వారు కోరారు. జోగిపేటలో సీఐటీయూ జిల్లా నాయకులు యాదగిరి, విద్యాసాగర్, జోగిపేట ఆటో యూనియన్ నాయకులు,నారాయణఖేడ్‌లో డివిజన్ నాయకులు ఎస్.చిరంజీవి, కార్మికులు రాజు, శివయ్య, సామెల్, రాములు, వెంకటేష్, మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, కల్హేర్‌లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం యాదగిరి, నారాయణఖేడ్ డివిజన్ నాయకులు ఎస్ చిరంజీవి, కార్మికులు రాజు, శివయ్య ,సామెల్ ,రాములు, వెంకటేష్, మహేందర్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బొల్లారంలో 58,59 జి.ఓ అర్హులందరికీ వర్తింపజేయాలి

- అదనపు కలెక్టర్‌లకు వినతిపత్రం అందజేసిన కౌన్సిలర్



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారంలోని అర్హులందరికీ 58, 59 జి.ఓ వర్తింపజేయాలని కౌన్సిలర్, బీఆర్ఎస్ నేత వారాల గోపాలమ్మ వెంకటయ్య అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, రాజర్షి షా లకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. గతంలో 58, 59 జీ.వోల దరఖాస్తులు 1900గాను 900 మాత్రమే రిజిస్ట్రేషన్ చేశారని.. మిగతా 1000 పైగా డబ్బులు కట్టి ఉన్నారన్నారు. వారు దరఖాస్తు చేసుకుంటే కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వనున్నట్లు తెలిపారు. బొల్లారంలోని మల్లన్న బస్తీ, బాలాజీ నగర్‌లో ఇంతవరకు విచారణ చేయలేదని వెంటనే విచారణ జరిపించాలన్నారు. కొంతమందికి రిజిస్ట్రేషన్ ఫీజు ఎక్కువ కట్టాలని డిమాండ్ నోటీసు పంపించారని.. మరి కొంతమందికి నోటీసులే జారీ చేయలేదన్నారు. వెంటనే అధికారులను పంపి విచారణ చేపట్టాలని ప్రజావాణిలో అదనపు కలెక్టర్లకు వినతి పత్రం ద్వారా విజ్ఞప్తి విజ్ఞప్తి చేశారు. అదనపు కలెక్టర్లు సానుకూలంగా స్పందించి త్వరలోనే విచారణ చేపడతారని హామీ ఇచ్చినట్టు ఆమె తెలిపారు. బొల్లారం బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు చక్రపాణి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత కంటి వెలుగును విజయవంతం చేయాలి



నవతెలంగాణ-కల్హేర్

ఈనెల 18 నుంచి జూన్ 12 వరకు 100 రోజుల పాటు జరిగే రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన కల్హేర్‌లోని స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం అవగాహనా సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అన్నారు వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సంపూర్ణ అంధత్వ నివారణ కోసం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని.. అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షురాలు గుర్రపు సుశీల అంజయ్య, జడ్పీటీసీ నంసింహారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మెన్ రమావత్ రాంసింగ్, మండల రైతు సమ న్వయ సమితి అధ్యక్షులు దుర్గారెడ్డి, ఎంపీటసీలు, పీఏసీఎస్ చైర్మెన్‌లు, సర్పంచ్‌లు, మండల అధికారులు, తాసిల్దార్ నాగేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అంగన్వాడీల ఎన్‌ఏచ్‌టీఎస్‌ను రద్దు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

అంగన్వాడీ ఉద్యోగులపై పని భారం పెరిగి అనేక ఇబ్బందులు పడుతున్నారని.. వారికి భారంగా మారిన ఎన్ఏచ్‌టీఎస్ యాప్ నూ వెంటనే రద్దు చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శశికళ, పి. మంగ, సీఐటీయూ నాయకులు పి.కృష్ణా డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సంగారెడ్డి ఐసిడిఎస్ కార్యాలయంలో సూపరింటెంట్‌కి అంగన్వాడీ యూనియన్ తరపున వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంగన్వాడీ ఉద్యోగులతో ఆన్లైన్, ఆఫ్ లైన్ రెండు రకాల పనులను ప్రభుత్వం చేయిస్తున్నదన్నారు. కేంద్రంతో పాటు రాష్ట్రం కూడా కొత్తగా ఎన్‌హెచ్‌టిఎస్ యాపున్ తీసుకువచ్చిందని.. దీంతో ఒకే పనిని అనేక సార్లు చేయాల్సి వస్తున్నదన్నారు. దీంతో అంగన్వాడీ ఉద్యోగులపై పని భారం పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ఉన్న పోషన్ ట్రాకర్ యాప్ మాత్రమే నిర్వహిస్తామని తెలిపారు. ఇక నుండి ఎన్‌హెచ్‌టిఎస్ యాప్ ద్వారా పని చేయకూడదని అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కమిటి నిర్ణయించదన్నారు.

కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



నవతెలంగాణ-కల్హేర్

కల్హేర్, సిర్గాపూర్, నిజాంపేట్ మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదకుటుంబాలకు ఆడపిల్లల పెండ్లిళ్ల భారం కావొద్దనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ ఈ పథకాలను తీసుకువచ్చారన్నారు. పేదలు ఈ పథకానలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఈ పథకం ద్వారా పేదలకు కూడా కార్పొరేట్ వైద్యం అందుతున్నదన్నారు. కంగ్రి మండల ఎంపీపీ సంగీత వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైరెన్ రుబీన నజీబ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ పరుశురాం,ఎంపీటీసీ అంబాజి, సిర్గాపూర్ మండలాధ్యక్షులు సంజీవ్‌రావు పాటిల్, ఖేడ్ మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ కౌన్సిలర్ లు మాజిద్, నర్సింలు,కో ఆప్షన్ సభ్యులు అంబదాస్, సర్పంచ్ లు మాణిక్‌రెడ్డి, సాయిలు, బీఆర్ఎస్ నాయకులు ప్రహ్లాద్, రాజప్ప, శివాజీరావు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల నిధుల వివరాలను అందజేయాలి



నవతెలంగాణ-పట్‌పల్లి

మండలంలోని గ్రామపంచాయతీలకు 2018 నుంచి ఎస్ఎఫ్‌సి, ఎఫ్‌ఎఫ్‌సి నిధులు ఎన్ని విడుదల అయ్యాయి.. ఎస్ఎఫ్‌సి నిధుల నుంచి ప్రతీ గ్రామ పంచాయతీకి ఎన్ని నిధులను ఖర్చు చేశారు.. ఎక్కడ ఆ నిధులను అభివృద్ధి పనులకు ఎప్పుడెప్పుడు వినియోగించారనే దానికి సంబంధించిన లొకేషన్‌తో పాటు ఫోటోలు, ఎంబి రికార్డులను ఆర్టిఐ చట్టం ద్వారా అందజేయాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ జోషి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎంపీడీవో జగదీశ్వర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఇంటి పన్నులు వసూలు చేసిన గ్రామపంచాయతీలకు అభివృద్ధి పనుల నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రెండు లక్షల రూపాయలను ఏ విధమైన పనులకు వినియోగించారనేది సమాచార రూపంలో అందజేయాలన్నారు. అదేవిధంగా 14, 15, ఫైనాన్స్ నిధుల నుంచి ఎన్ని లక్షల రూపాయలు విడుదలయ్యాయి.. ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుండి తెలంగాణ క్రీడా ప్రంగాణాలకు ఎన్ని గ్రామపంచాయతీలకు నిధులను ఎంత పేమెంట్ చేశారనే వివరాలు తెలియపరచాలన్నారు. ఆయన వెంట అశోక్ గౌడ్, శంకరప్ప తదితరులు ఉన్నారు.

పటేల్‌గూడను ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దుతాం



నవతెలంగాణ-అమీన్‌పూర్

గ్రామంలోని సమస్యలను పరిష్కరించుకోవడానికి గ్రామసభ ఎంతో ఉపయోగపడుతుందని.. కాబట్టి ఈ సభ ద్వారా గ్రామస్తులు సమస్యలను పాలకవర్గ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సర్పంచ్ ఈర్ల నీతిషా శ్రీకాంత్ కోరారు. సోమవారం పటేల్‌గుడ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ సభ సమావేశానికి ముఖ్యఅతిథిగా అమీన్ పూర్ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఈర్ల దేవానంద్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. స్థానిక సర్పంచ్ ఈర్ల నీతిషా శ్రీకాంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామసభలో గ్రామస్తులు పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. పటేల్ కూడా గ్రామంలో ఉన్న కాలనీల సమస్యలను పరిష్కరించడానికి దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహకారంతో పటేల్‌గూడను అభివృద్ధి పథంలో ముందు ఉంచుతామన్నారు. రాజకీయాల కతీతంగా అభివృద్ధిలో గ్రామాన్ని ముందుకు తీసుకెళ్లి ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. స్థానిక సర్పంచ్ ఇర్ల నితిషా శ్రీకాంత్, ఉపసర్పంచ్ పసుల జానకి జ్ఞానేశ్వర్,గ్రామ పంచాయతీ సెక్రటరీ ఉమా మహేశ్వర్, పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రామకోటి రామరాజుకు ఘనంగా సన్మానం



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ వచ్చిన సందర్భంగా రామకోటి రామరాజును గజ్వేల్ మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో సోమవారం చైర్మన్ రాజమౌళి, కౌన్సిలర్లతో కలిసి ఘనంగా శాలువతో సత్కరించారు. ఈ సందర్భంబగా మున్సిపల్ చైర్మన్.రాజమౌళి మాట్లాడుతూ రామకోటి రామరాజు గత 30 సంవత్సరాల నుంచి అనేక రాకలుగా చిత్రాలు వేసి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు.. రాష్ట్రస్థాయిలో గజ్వేల్ వాసికి కళారత్న అవార్డ్ రావడం ఆనందంగా ఉందన్నారు. స్వాతంత్ర సమరయోధుల చిత్రాలను, రాష్ట్ర ప్రముఖుల చిత్రాలను చక్కగా వేసి అందరిని అబ్బుర పరిచారన్నారు. నవధాన్యాల నుంచి మొదలుకొని సబ్బుబిళ్ళ వరకు వేలాది చిత్రాలను వేసి కళామతల్లి ముద్దుబిడ్డగా అతనికి అతనే సాటి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో: వైస్ చైర్మన్ జక్కియోద్దీన్, కౌన్సిలర్స్ రహీం, బబ్బురి రజిత, అల్వాల బాలేష్, నాయకులు పంబాల శివకుమార్, మామిడి శ్రీధర్, శీర్ల మల్లేశం, కో ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్, గంగిశెట్టి రాజు, షరీఫా ఉమర్. సామాజిక కార్యకర్త సాధక్ పాషా, వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకంపై అవగాహన



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని ప్రాథమిక పశు వైద్య కేంద్రంలో శ్వేత కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి బాలేశం గౌడ్, జెడ్పీటీసీ సుధాకర్ రెడ్డి, ఏపిజీవీబి బ్యాంకు మేనేజర్ రావి జనార్ధన్, డీసీసిబీ బ్యాంక్ మేనేజర్ నాగభూషణం హాజరై మాట్లాడుతూ మండల పరిధిలోని విజయ, కరీంనగర్, ముల్కనూరు, నర్మాల్ పాల కేంద్రాలలో పాలు పోసే సభ్యత్వం ఉన్న పాడి రైతులకు కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకంలో స్వల్పకాలిక రుణాలు వ్యక్తిగతంగా, సంయుక్తంగా అందించడం జరుగుతుందన్నారు. బ్యాంక్ సేవలు వినియోగించుకొని రైతులు ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ విజయ డైరీ మేనేజర్ సిద్దేశ్వర్, చంద్రశేఖర్ రెడ్డి, మహేందర్, వడ్ల యాదగిరి, వెటర్నరీ సిబ్బంది, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు పంపిణీ



నవతెలంగాణ-నంగునూరు

విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలపై అవగాహన కల్పించడం వల్ల వారు ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు అవకాశం ఉందని నంగునూరు వైద్యాధికారి సాయికృష్ణ అన్నారు. సోమవారం నంగునూరు మండలం మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా రంగవల్లుల పోటీలు నిర్వహించారు. బీజేపీ జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు, మహిళా మోర్చా మండల శాఖ అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి, బీజేపీ నాయకుడు రాజలింగం తదితరుల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ పోటీలకు మండల వైద్యాధికారి సాయి కృష్ణ హాజరై విద్యార్థులకు బహుమతులను అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దారం నాగేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సాయికృష్ణ మాట్లాడుతూ మార్కులు, ర్యాంకుల హడావిడిలో పడి దేశ సంస్కృతి సాంప్రదాయాలను మర్చి పోతున్న తరుణంలో విద్యార్థులకు పోటీలను నిర్వహించడం అభినందనీయమన్నారు. బీజేపీ జిల్లా కార్యదర్శి వాసరి యాదమల్లు మాట్లాడుతూ విద్యార్థులు పండుగలలోని పరమార్థాన్ని తెలుసుకుని సంప్రదాయాలను సంరక్షించుకోవడానికి కృషి చేయాలని సూచించారు. మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు జ్యోతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించడం కోసం సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం వివిధ రకాల పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి, సమ్మయ్య, ప్రసన్న రాజ్యలక్ష్మి, దరిపల్లి ఎల్లం, సీహెచ్ రమేశ్, మంజుల, తడకంటి రాజు పాల్గొన్నారు.

అధికారులు జవాబుదారీగా పనిచేయాలి

- ఎంపీపీ తాండ పాండుగౌడ్
- సమస్యలకు పెట్టినిల్లుగా విద్యుత్ శాఖ
- మండల సర్వసభ్య సమావేశం





నవతెలంగాణ-మర్కుక్

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ సర్వసభ్య సమావేశం దృష్టికి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించి సభ గౌరవాన్ని కాపాడుతూ, ఆధికారులు జవాబుదారీగా ఉండాలని మర్కుక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మర్కుక్ ఎస్సీ పంక్షన్ హాల్లో ఎంపీపీ అద్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు వారి వారి శాఖల నివేదికలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా మర్కుక్ వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి మాట్లాడుతూ చేబర్తిలో మిషన్ భగీరథ నీళ్ళు రావటం లేదని సంబంధిత అదికారులకు చెప్పినా ఫలితం లేకుండా పోయిందన్నారు. మండలంలోని చెరువులు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని, వాటిని సర్వే నిర్వహించి, హద్దులు గుర్తించాలన్నారు. ఐకెపీలో అవకతవకలు జరుగుతున్నాయని వాటిని గుర్తించి, పరిష్కరించాలని కర్కపట్ల సర్పంచ్ గాజే నర్సింలు సూచించారు. సభలో దృష్టికి వచ్చిన సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కారించాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఎంఆర్సీ భవనంలో త్వరలో ప్రారంభించాలని ఎంఈవో సూచించారు. సర్వసభ్య సమావేశానికి సంబంధిత అధికారులు రావటం లేదని, వారిపై చర్యలు తప్పవనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడివో ప్రవీణ్, తహశీల్దారు భాగ్యరేఖ, జడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి, ఎంపీటీసిల ఫోరం మండలాద్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్, ఎంపీటీసిలు గోలి నరేందర్, చైతన్య, ధనలక్ష్మి, సర్పంచులు అచ్చంగారి భాస్కర్, నర్సింలు, గాయిత్రి, వివిధ శాఖల ఆదికారులు నాగేందర్ రెడ్డి, ఉదయ భాస్కర్ రెడ్డి, డా.శ్రీనివాస్, డా.రాకేష్ కుమార్, తిర్మల్ రెడ్డి, ఎంపీవో రాజలింగం, ఈసీ రాజు, ఆర్ఐ బాలకృష్ణ, ఐసీడీఎస్ సూపర్ వైజర్ దుబేరా, ఫారెస్ట్ ఆఫీసర్ షకవత్ హుస్సేన్ తదితరులున్నారు.

సమస్యలకు పెట్టినిల్లుగా విద్యుత్ శాఖ

మండలంలోని చేబర్తి, అంగడికిష్టాపూర్, దామరకుంట, కర్కపట్ల గ్రామాలలో విద్యుత్ సమస్యల పై విద్యుత్ ఏఈ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం శూన్యమని ఎంపీటీసీలు సాయిరెడ్డి చైతన్య, రాజమైన కృష్ణ యాదవ్, గోలి నరేందర్లు ఆరోపించారు. మీటర్ మార్చడానికి తమ వద్ద విద్యుత్ సిబ్బంది రూ.15 వందల లంచం తీసుకున్నారని అవేదన వ్యక్తం చేశారు. సీఎం మండలంలో అవినీతికి పాల్పడుతున్న విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్సీ తీసుకున్న సమయంను, మళ్ళీ విద్యుత్ ఇవ్వాలన్నారు. విద్యుత్ ఏఈ ప్రజాప్రతినిధులు పోన్ చేసినా స్పందించటం లేదన్నారు. మండలంలో విద్యుత్ ట్రాన్స్ పార్మర్లు, తీగలు యమపాషాలుగా వేలాడుతున్నా పట్టించుకోవడం లేదని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వసభ్య సమావేశానికి కావాలని డూమ్మా కొట్టి ఆర్డిజన్ (కంప్యూటర్ ఆపరేటర్)ను పంపటమేందని ప్రశ్నించారు. డబ్బులిస్తే డీడీలు కట్టకున్నా కంపెనీలకు బడారైతులకు ట్రాన్స్‌ఫార్మర్లు పెడుతున్నారని, సామాన్య రైతులను మాత్రం ఇబ్బందులకు గురిచేస్తున్నరన్నారు. ఇప్పటి కైనా సంబంధిత అధికారులు తీరు మార్చుకుని ప్రజల సమస్యలను పరిష్కరించాలన్నారు.

నిల్వ ఉన్న ఆహార పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు

- 6 హొటళ్లకు రూ.25 వేల జరిమానా



నవతెలంగాణ-దుబ్బాక

హొటల్ యజమానులు పరిశుభ్రమైన ఆహార పదార్థాలనే ప్రజలకు విక్రయించాలని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలు, మాంసం ఉత్పత్తులు, తిను బండారాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట జిల్లా ఫుడ్ ఇన్స్ పెక్టర్ చేపూరి కృష్ణమూర్తి హెచ్చరించారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని పలు హొటల్లు, బిర్యాని సెంటర్లను మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మాట్లాడుతూ 6 హొటల్లలో నిల్వ ఉన్న పదార్థాలను, పలు బిర్యాని సెంటర్లలో ఫుడ్ కలర్‌లను వాడుతున్నట్లు తమ తనిఖీల్లో గుర్తించామన్నారు. ఒక్కో హొటల్‌కు రూ.5 వేల చొప్పున 6 హొటల్ల యజమానులకు మొత్తంగా రూ.25 వేల జరిమానా విధించడం జరిగిందన్నారు. హొటల్ యజమానులు ఫుడ్ సేఫ్టీ సర్టిఫికెట్‌ను కచ్చితంగా కలిగి ఉండాలన్నారు. ఫుడ్ సేఫ్టీ నిబంధనలు అతిక్రమిస్తే జరిమాణాలే కాకుండా జైలు శిక్ష విధించడం జరుగుతుందని హెచ్చరించారు. పట్టణంలో ప్రతి దుకాణదారుడు వృత్తి వ్యాపార లైసెన్స్‌ను కలిగి ఉండాలని, ప్లాస్టిక్ ఉత్పత్తులు వాడొద్దన్నారు. లేకపోతే జరిమానాలు విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట ఇన్చార్జి శానిటరీ ఇన్ స్పెక్టర్ ఎం.దిలీప్ కుమార్, సిబ్బంది రాజశేఖర్, రాజయ్య ఉన్నారు.

త్వరలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు జాతీయ స్థాయి గుర్తింపు

- మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

త్వరలోనే మంత్రి హరీశ్‌రావు కృషితో సిద్దిపేట ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు దేశ స్థాయిలో అత్యుత్తమ మార్కెట్‌గా గుర్తింపు రానుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక మండలి సమావేశం మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షత సిద్దిపేట పత్తి మార్కెట్ యార్డ్ లో సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాల పై పాలక మండలి తీర్మానం చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంత్రి హరీష్ రావు కృషి తో దేశ స్థాయి గుర్తింపు రాబోతున్న సందర్భంగా మంత్రి హరీష్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలే ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ ప్రతినిధుల బృందం ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను సందర్శించి మార్కెట్‌లో చేపడుతున్న పరిశుభ్రత, ఇతర సౌకర్యాలు చూసి సంతృప్తి వ్యక్తం చేశారని ఎన్నడూ లేనివిధంగా ధాన్యం కొనుగోలులో ఆదర్శంగా నిలిచామన్నారు. 3 రోజుల్లోనే రైతులకు డబ్బులు చెల్లించామని, ఇది తెలంగాణ ప్రభుత్వం రైతుల పట్ల ఉన్న ప్రేమకు నిదర్శనమన్నారు. మున్సిపల్ టాక్స్ బకాయి ఉన్న రూ.64 లక్షలు సిద్దిపేట మున్సిపాలిటికి పాలకమండలి చెల్లించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గంప రాంచందర్ రావు, మార్కెట్ సెక్రటరీ వెంకటయ్య , పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని పునరుద్ధరించాలి

- కలెక్టర్‌కు దండం పెడుతూ విద్యార్థుల వేడుకోలు



నవతెలంగాణ-చేర్యాల

మండల పరిధిలోని ఆకునూరులో గతంలో జడ్ పీహెచ్ఎస్ పాఠశాలలో ఎత్తి వేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తిరిగి పున: ప్రారంభించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి బంగారు ప్రేమ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సోమవారం పాఠశాల ఆవరణలో కలెక్టర్ సారు జర స్పందించండి అంటూ మోకాళ్లపై కూర్చొని దండం పెడుతూ విద్యార్థులు వేడుకున్నారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాన్ని ప్రభుత్వం ఎత్తివేయడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో ఆకునూరు గ్రామ విద్యార్థులతోపాటు ఇతర గ్రామాలకు చెందిన విద్యార్థులు ఈ పరీక్షా కేంద్రంలోనే పరీక్షలు రాసే వారని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఇతర ప్రాంతానికి వెళ్లి పరీక్షలు రాయాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, డీఈఓలు స్పందించి ఎత్తివేసిన పరీక్ష కేంద్రాన్ని తిరిగి పున: ప్రారంభించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల ఉపాధ్యక్షులు సుంచు సంజయ్, రాజు, మౌనిక, రజిత, పూజ, రవళి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఆత్మీయ పూర్వవిద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ కేంద్రంలో గల ప్రభుత్వం పాఠశాలలో 1991 నుంచి 92 సంవత్సరం లో 10 వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. మృతి చెందిన 9 మంది స్నేహితులకు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత 65 మంది విద్యార్థులు అందరూ కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చిన్ననాటి వలె ఆడుతూ పాడుతూ రోజంతా ఉల్లాసంగా గడిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించడం సంతోషంగా ఉందని అన్నారు. జీవితంలో ఎన్నో కష్టసుఖాలు వచ్చి పోతుంటాయని స్నేహితులతో కలిసినప్పుడు అన్ని మరిచిపోతామని తెలిపారు. జీవితంలో ఎన్ని ఉన్నా స్నేహం గొప్పదని తెలిపారు. స్నేహితుల కుటుంబ సభ్యులతో గడపడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, వీఆర్వో వెంకట్ నర్సింహారెడ్డి, పెద్ద శ్రీనివాస్, అమర్ రాము, రమణారెడ్డి, శ్రీను, తిరుపతి, కృష్ణమూర్తి, రాజు, ఉమ, కోటేశ్వరి, పద్మ తదితరులను పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి సమిష్టి కృషి

హుస్నాబాద్ మండల అధ్యక్షుడు చందు



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

గ్రామస్థాయి నుండి కాంగ్రెస్ పార్టీ బలుపేతానికి సమిష్టిగా కార్యకర్తలు అందరు కృషి చేయాలని హుస్నాబాద్ మండల అధ్యక్షుడు బంక చందు అన్నారు. సోమవారం హుస్నాబాద్ మండలంలో గ్రామ కమిటీల నియామకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్లు నాయక్ తండా గ్రామ అధ్యక్షుడిగా లావుడియా బికన్, మాలపల్లి బత్తుల మల్లికార్జున్, కుచనపల్లి మామిడి రాజు, ఉమ్మాపూర్ బెజ్జంకి బాబు, పొట్లపల్లి కర్ర రవీందర్ రెడ్డి, మీర్జాపూర్ వేల్పుల సంపత్, బంజరుపల్లి రీక్కల రాజి రెడ్డి ని కార్యకర్తలు నాయకుల సమక్షంలో గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు. 2024లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో అధికారం దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.

స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహిద్దాం



నవతెలంగాణ-సిద్దిపేట

స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహిద్దామని నెహ్రు యువ కేంద్ర జిల్లా యువజన అధికారి మూల రంజిత్ రెడ్డి, కార్యక్రమ అధికారి కిరణ్ కుమార్‌లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో యువజన సంఘాలు, విద్యార్థులు స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని, నెహ్రు యువ కేంద్ర ఆధ్వర్యంలో 12 బ్లాక్‌లలో వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 12న విపంచి కళావేదికలో నిర్వహించే వేడుకలను విజయవంతం చేయాలని యువతను కోరారు. ఈ కార్యక్రమంలో యువజన అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజిక సేవకులు వలస సుభాష్ చంద్రబోస్, యువజన సంఘాల జిల్లా ఉపాధ్యక్షులు అధికం రాజా గౌడ్, యువజన సంఘ నాయకులు బాయికాడి లక్ష్మణ్, కొండాపురం నరసింహ, మారోజు విశ్వరూప చారి తదితరులు పాల్గొన్నారు.

అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట

విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, అనుకున్న లక్ష్యాలను సాధించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సరోజ అన్నారు. సిద్దిపేట బీసీ స్టడీ సర్కిల్ లో 75 రోజుల పాటు ఎస్సై, కానిస్టేబుల్ అభ్యర్థులకు ఇచ్చే ఉచిత శిక్షణను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉచిత శిక్షణలో పూర్తిస్థాయి అటెండెన్స్ ఉన్న అభ్యర్థులందరికీ ప్రతి నెల రూ 1000 చొప్పున ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణను సద్వినియోగం చేసుకొని లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ దయాసాగర్, స్టడీ సర్కిల్ సిబ్బంది, ఫ్యాకల్టీ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏళ్ల తరబడి పల్లె రోడ్లకు మహర్దశ

- రైతుల, ప్రయాణికులకు సులభతరం.
- బీటీ రోడ్ల నిర్మాణానికి రూ.14.55 కోట్లు మంజూరు
- మంత్రి హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట రూరల్

నారాయణ రావు పేట మండలంలోని గ్రామాల కు బిటి రోడ్ల నిర్మాణానికి రూ.14.55 కోట్ల నిధులు మంజూరైనట్లు మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఏళ్ల తరబడి మట్టి రోడ్లుగా ఉన్న నారాయణ రావు పేట మండలంలోని గోపులాపూర్ గ్రామం నుంచి నారాయణ రావు పేటకు 4 కిలో మిటర్ల బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 3.99 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అదేవిధంగా మాటిండ్ల నుండి జిల్లెల బార్డర్ వరకు 2 కిలో మిటర్లన్నర బిటి రోడ్డు నిర్మాణానికి రూ. 3 కోట్ల 73 లక్షల నిధులు మంజూరు అయినట్లు, మాల్యాల గ్రామం నుండి నారాయణ రావు పేట మండల కేంద్రం వరకు పోయే దారి ఇక బిటి రోడ్డు గా మారనుంది. 4 కిలోమీటర్లన్నర ఉన్న మట్టి రోడ్డును రూ.4.27 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు మంత్రి చెప్పారు. దీనితో నారాయణ రావు పెట, మాల్యల గ్రామాల రైతులు, ప్రయాణికులకు మేలు జరుగనుందన్నారు. అదేవిధంగా గుర్రాల గొంది గ్రామం లోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వెళ్లే దారికి కిలో మీటరర్ బిటి రోడ్డు నిర్మాణానికి రూ.1 కోటి 5 లక్షల నిధులు మంజూరు అయినట్లు చెప్పారు.. నారాయణ రావు పేట మండల కేంద్రం బంజేరుపల్లి రోడ్డు నుండి బుగ్గరాజేశ్వర స్వామి దేవాలయం వరకు కిలో మిటరున్నర బిటి రోడ్డు నిర్మాణానికి రూ.1.50 కోట్ల నిధులు మంజూరు అయినట్లు చెప్పారు. ఈ బీటీ రోడ్ల నిర్మాణంతో ఈ గ్రామాల వారికి రైతులకు, ప్రజల ప్రయాణానికి సులభతరం కానుందని మంత్రి చెప్పారు. త్వరితగతిన టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టి అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిధులు మంజూరు చేసినందుకు మండల ప్రజా ప్రతినిధులు రైతులు గ్రామ ప్రజలు మంత్రి హరీశ్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

నిరుద్యోగులను మరిచిన మోదీ ప్రభుత్వం

నోటిఫికేషన్లు వేస్తూ మాట తప్పని కేసీఆర్ ప్రభుత్వం

మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

ముఖ్యమంత్రి కేసీఆర్ మాట ప్రకారం వరుసగా నోటిఫికేషన్లు వేస్తూ ఖాళీ ఉద్యోగాలను రాష్ట్రంలో భర్తీ చేస్తున్నారని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక మార్కెట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు కల్పిస్తామని గద్దెనెక్కిన మోదీ సర్కార్ ఉద్యోగాలు కల్పించకపోగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ఒక్కొక్కటిగా అమ్ముతున్నారని విమర్శించారు. మోదీ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలుగానే మిగిలి పోయాయన్నారు. ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థిని విద్యార్థులు, విద్యార్థి యువకులు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌పరం చేయడం వల్ల తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. మోదీ ప్రభుత్వ అసమర్థత, అనాలోచిత నిర్ణయాల వల్ల దేశంలో నిరుద్యోగం పెచ్చరిల్లిపోతున్నదన్నారు. తద్వారా అన్ని రంగాల్లో భారత దేశ పరువు మంట కలిసి పోతుందన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన సైనిక నియామకాల్లో కూడా కాంట్రాక్ట్ పద్ధతిని ప్రవేశపెట్టిన చరిత్ర మోదీ ప్రభుత్వానిదేనని అన్నారు. ఎటువంటి పైరవీ అపవాదు లేకుండా పారదర్శకతతో తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ నియామక ప్రక్రియను చేపడుతుందన్నారు. రాష్ట్రంలో వరస నోటిఫికేషన్లు వేస్తుంటే బీజేపీ నాయకులు తట్టుకోలేక పోతున్నారన్నారు.

నేడు దూల్మిట్టకు మంత్రి ఎమ్మెల్యే పర్యటన

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రానికి నేడు రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రానున్నట్లు సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణు గోపాల్ రెడ్డి సోమవారం తెలిపారు. మండల కేంద్రంలో రూ.1.10 కోట్ల నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు మంత్రి హరీష్‌రావు జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రానున్నట్లు ఆమె తెలిపారు

వామపక్ష నాయకుల అక్రమ అరెస్టులు దుర్మార్గం

నవ తెలంగాణ - సిద్దిపేట

రన్నింగ్ క్వాలిఫై అయిన ఎస్.ఐ, కానిస్టేబుల్ అభ్యర్థులను మెయిన్స్‌కు అనుమతించాలని ఆందోళన చేస్తున్న ఎస్.ఎఫ్.ఐ, డివైఎఫ్ఐ వామపక్ష నాయకుల అక్రమ అరెస్టులు దుర్మార్గమని, అర్ధరాత్రి ఇండ్లలోకి వెళ్లి అరెస్టులు చేయడం సిగ్గుచేటని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రెడ్డమైన అరవింద్, దాసరి ప్రశాంత్ అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ విద్యార్థి, యువజన సంఘాలు ఛలో ప్రగతిభవన్ కార్యక్రమానికి పిలుపునివ్వగా, అర్ధరాత్రి నుంచే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకత్వాన్ని అక్రమంగా హైదరాబాద్ రాకుండా ముందస్తు అరెస్టులు చేయడం హేయమైన చర్య అన్నారు. మంచిర్యాల జిల్లాలో పుప్పాల రవికుమార్ అనే అభ్యర్థి ఆత్మహత్య చేసుకుని చనిపోయారని, తక్షణమే రాష్ట్ర హోంమంత్రి, పోలీసు రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్, డిజిపి తక్షణమే అభ్యర్థులతో చర్చలు జరిపి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అక్రమంగా రాష్ట్ర వ్యాప్తంగా అరెస్ట్ చేసిన విద్యార్థి నాయకులను, ప్రగతి భవన్ ముట్టడిలో అరెస్ట్ అయిన వారిని తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా గడీల భైరవరెడ్డి



నవతెలంగాణ-సిద్దిపేట

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడిగా సిద్దిపేటకు చెందిన గడీల భైరవరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులో జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘాల సమాఖ్య 2023 నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా దూదిపాల విజయపాల్ రెడ్డి (నల్గొండ), ఉపాధ్యక్షులుగా కే బాల్ రెడ్డి, రావిపల్లి శ్రీ రాంరెడ్డి, సింగిడి రామస్వామి, సహాయ కార్యదర్శులుగా లక్ష్మారెడ్డి, కాంతాల నారాయణరెడ్డి, గౌరవ సలహాదారులుగా జీడిపల్లి రామచంద్రరావు, డి ఎం ప్రసాద్, పులి రంగారెడ్డి, కోశాధికారిగా హెచ్ జైపాల్, న్యాయ సలహాదారుడిగా మేకల నరసింహారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని తెలిపారు. రైతుల శ్రేయస్సు కొరకు 2009 సంవత్సరం నుంచి ఇప్పటివరకు అనేక పోరాటాల ద్వారా రైతు సమస్యల పరిష్కారం కోసం పని చేశానని తెలిపారు. వ్యవసాయ అభివృద్ధి కొరకు, రైతుల సంక్షేమం కొరకు వారి వెన్నంటే ఉంటూ, వారి సమస్యలను పరిష్కారం కొరకు ఎల్లప్పుడు శాయశక్తులకు కృషి చేస్తానని అన్నారు.

శస్త్ర చికిత్స వైద్యుడికి కుంచె కళాకారుడి కానుక



నవ తెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పరిసర ప్రాంతాల ప్రజలకు అరుదైన శస్త్ర చికిత్సలు చేస్తూ వారి మన్ననలు పొందుతున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా.హేమరాజ్ సింగ్ సేవలను కొనియాడుతూ ఆయన చిత్రపటాన్ని కుంచెతో గీసి తన అభిమానాన్ని చాటుకున్నాడు ఓ చిత్ర కళాకారుడు. దుబ్బాక పట్టణ కేంద్రానికి చెందిన జాతీయ చిత్రకారుడు కాముని మల్లికార్జున్ ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్, శస్త్ర చికిత్స వైద్యుడు డా. హేమరాజ్ సింగ్ చిత్రాన్ని గీసారు. సోమవారం ఈ చిత్రపటాన్ని దుబ్బాక ఏరియా ఆసుపత్రిలో డా.హేమరాజ్ సింగ్‌కు కానుకగా అందజేశారు. జర్నలిస్ట్ పరశురాం గౌడ్ ఉన్నారు.

ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు చైర్మన్ నియమించాలి

డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి. శంకర్



నవతెలంగాణ -గజ్వేల్

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్‌కు చైర్మన్, సభ్యులను నియమించి దళితులపై దాడులను అరికట్టాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. భారత దేశ తొలి ముస్లిం మహిళ ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 192వ జయంతిని గజ్వేల్ అంబేద్కర్ విగ్రహం ముందు దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ మాట్లాడుతూ ప్రశాంతంగా వున్న తెలంగాణలో మతోన్మాద శక్తులు దళిత బహుజనులపై దాడులు చేస్తూ శాంతిభద్రతల సమస్యలను సృష్టిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొటగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పని చేసే దళిత ఉపాధ్యాయుడైన మల్లికార్జున్ వినాయక చంద ఇవ్వడాన్ని నిరాకరించిన పాపానికి దేవుళ్ళను కించపర్చాడని బలవంతంగా క్షమాపణలు చెప్పించడం తగదన్నారు. నిందితులైన బీజేపీ నాయకులను వెంటనే అరెస్టు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యులు మైస రాములు, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, మాలమహానాడు రాష్ట్ర ప్రచార కార్యదర్శి తుమ్మ శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు చిప్పల యాదగిరి, డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, సీనియర్ నాయకులు కట్కూరి రాములు, జాలిగామ బాలనర్సయ్య, స్వామి, చంద్రం, ఎల్లం పాల్గొన్నారు.

బహిలింపూర్ గ్రామంలో ముగ్గుల పోటీలు

బహుమతులు అందజేసిన సర్పంచ్



నవతెలంగాణ-ములుగు

సంక్రాంతి పండుగ వస్తున్న సందర్భంగా బహిలింపూర్ గ్రామంలో సోమవారం సర్పంచ్ నేర్లపల్లి స్వాతి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సర్పంచ్ నేర్లపల్లి స్వాతి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోనే మొదటిసారిగా బహిలింపూర్ గ్రామంలో ముగ్గుల పోటీలు నిర్వహించామన్నారు. మొదటి బహుమతి గొల్లపల్లి అంజలి,రెండవ బహుమతి శైలజ, మూడవ బహుమతి మౌనిక, మహేశ్వరిలకు లభించింది. పోటీలో పాల్గొన్న 42 మందికి సంక్రాంతి కానుకగా చీరను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లింగారెడ్డి, ఉప సర్పంచ్ కనకయ్య, వార్డు మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలి



నవ తెలంగాణ-మిరుదొడ్డి

సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్క రూ సహకరించాలని సీపీ శ్వేత అన్నారు. నేరాలను అదుపు చేయడానికి సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని వెల్లడించారు. మిరుదొడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు సోమవారం సీపీ శ్వేత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు దాతలు సహకరించడం హర్ష నియమన్నారు. గ్రామాల్లో ఏవైనా నేరాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని వెల్లడించారు. ఒక్కో సీసీ కెమెరా వందమంది పోలీసులతో సమానమని, ప్రతి గ్రామంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజా ప్రతినిధులకు గ్రామస్తులకు సూచన చేశారు. సీసీ కెమెరా ఏర్పాటుకు సహకరించిన దాతలను సిపి శ్వేత శాలువాతో ఘనంగా సన్మానించారు. సిఐ హరికష్ణ, ఎస్ఐ శ్రీధర్ గౌడ్ పలువురు పాల్గొన్నారు.

క్రీడా పోటీల ఏర్పాట్లను పరిశీలించిన సీఐ

నవ తెలంగాణ హుస్నాబాద్ రూరల్

ఈ నెల 12 హుస్నాబాద్‌లో స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించే క్రీడా పోటీలకు ఏర్పాట్లను సోమవారం హుస్నాబాద్ సీఐ ఎర్రల్ల కిరణ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ లోని క్రీడా ప్రాంగణంలో మంగళ, బుధవారాల్లో రెండు రోజులు జిల్లాస్థాయి కబడ్డీ క్రీడోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాలకు చెందిన ఆసక్తి కలిగిన క్రీడాకారులు హుస్నాబాద్ ఎస్సై శ్రీధర్ ను సంప్రదించాలని కోరారు. నేటినుండి ప్రారంభం కానున్న కబడ్డీ క్రీడ పోటీలను సిపి శ్వేత రెడ్డి ప్రారంభిస్తారన్నారు. కబడ్డీ టోర్నమెంట్ గెలిచిన జట్టుకు సిపి చేతుల మీదుగా సిద్దిపేట లో బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఈటిలు జంగపల్లి వెంకటనరసయ్య, వెంకటస్వామి, హెడ్ కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను విజయవంతం చేయాలి

నవతెలంగాణ -గజ్వేల్

ఈ నెల 18 నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఛైర్మన్ నేతి చిన్న రాజమౌళి, కమిషనర్ విద్యాధర్ తెలిపారు. సోమవారం సమావేశ మందిరంలో కౌన్సిల్ సభ్యులు, మెడికల్ సిబ్బంది, ఆశ వర్కర్లతో సమావేశంలో చర్చించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుపోయి 18 నుండి జరగనున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకునేలా ప్రయత్నించాలని వారు సూచించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 20 వార్డుల్లో కౌన్సిల్ సభ్యులు ప్రత్యేక దష్టి పెట్టి కంటి పరీక్షలు అవసరం ఉన్న వారిని గుర్తించి శిబిరానికి తీసుకురావాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అవసరం ఉన్నవారందరూ సద్వినియోగం చేసుకునేలా ప్రయత్నించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ జాకీర్, డి ఎం హెచ్ ఓ విజయ రాణి, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

రైతుల ఆదయం పెంచడమే లక్ష్యం

నవతెలంగాణ ములుగు

రాష్ట్రంలో ఉన్న చిన్న సన్న కారు రైతుల ఆదాయాన్ని పెంచాలని లక్ష్యంతోనే ముందుకు వెళుతున్నామని కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం వీసీ నీరజ ప్రభాకర్ అన్నారు. సోమవారం ములుగులోని ఉద్యాన విశ్వవిద్యాలయం అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తమిళనాడు రాష్ట్రంలోని కొట్టకుప్పం జిల్లా విల్లాపురం కు చెందిన పవర్ గు హైదరాబాదులోని దీప్తి మణాళిని డిజైన్ స్టూడియో కు చెందిన ప్రతినిధులతో పలు అంశాలపై ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా బీసీ మాట్లాడారు మొక్కల నుంచి సహజమైన ఫైబర్ను వెలికి తీసేందుకు సాంకేతిక మద్దతు అవసరం ఉందన్నారు మార్కెట్లో ఎక్కువ వీలుగా ఉన్న ఫైబర్ ను మరింత ఉత్పత్తి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు ఈ అంశాలపై ఆయా సంస్థలతో ఒప్పందం చేసుకోవడం జరిగిందన్నారు దీనివల్ల రాష్ట్రంలోని సన్న చిన్న కారు రైతుల ఆదాయాన్ని పెంచే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు రిజిస్టర్ భగవాన్ డీన్ కిరణ్ కుమార్ పీజీ స్టూడెంట్స్ డీన్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

ఘనంగా గోదా రంగనాథస్వామి కల్యాణం

నవతెలంగాణ-నంగునూరు

ప్రతి ఏటా ధనుర్మాసం పరమ పవిత్ర మాసమని కల్యాణంలో పాల్గొన్న వారికి సకల శుభాలు కలుగుతాయని వైదికులు డింగరి రంగాచార్యులు, డాడూరి చరణ్ చార్యులు భక్తులకు ఉపదేశించారు. నంగునూరు మండలం పాలమాకుల గ్రామం లోని వేంకటేశ్వరాలయంలో సోమవారం గోదారంగనాథస్వామి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు.ఈసందర్భంగా పూజారులు గోధా, రంగనాథస్వామి కల్యాణ విశిష్టతను వివరిస్తూ గోధాదేవి స్వామిని పరిణయమాడేందుకు ధనుర్మాసంలో నెల రోజులపాటు తిరుప్పావై అనుసంధానం చేసిందన్నారు. కార్యక్రమంలో సేనాపతి రామాచార్యులు, ఆలయ పూజారి డింగరి విష్ణు తేజాచార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పనులు చేసినా వేతనాలివ్వరా?

నవ తెలంగాణ-రాయపోల్



ఉపాధి పనులు చేసి నెలలు గడుస్తున్న వేతనాలు చెల్లించడం లేదని, పనులు చూపించడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. డీబీఎఫ్ చేపట్టిన ఉపాధి హామీ పథకం పరిరక్షణ ఉద్యమంలో భాగంగా సోమవారం రాయపొల్ మండలంలోని కొత్తపల్లి, రాయపొల్ గ్రామాలలో నాట్లు వేస్తున్న, పత్తి ఎరుతున్న కూలీలను కలిసి ఉపాధి హామీ పనులపై డీబీఎఫ్ బృందం చర్చించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తపల్లిలో పనిచేసి ఆరు నెలలు దాటుతున్న వెతనాలు ఇవ్వలేదని గంగ గ్రూపుకు చెందిన ఎల్లవ్వ అవెదన వ్యక్తం చేశారు.నాభర్త చనిపొయాడని వితంతు పెన్షన్ కు దరఖాస్తు చేసిన పెన్షన్ ఇవ్వడం లేదని యాదమ్మ కన్నీరు పెట్టుకుంది. రాయపొల్ గ్రామంలో నాట్లు వేస్తున్న కూలీలు పనులు చూపడం లేదని ,చేసిన పనికి వేతానాలు ఇవ్వలేదని జాంబవంతుడు, మున్న,జైకిసాన్, విఘ్నెశ్వర తదితర గ్రూపులకు చెందిన మల్లగల్ల యాదవ్వ, లీలవ్వ తదితరులు అవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హమి చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం నీర్వీర్యం చెస్తుందన్నారు.నిధులు ఇవ్వడం లేదని,పనులు చూపించడం లేదన్నారు.ఉపాధి హమి పరిరక్షణకు ఐక్య ఉద్యమం చెపడుతామన్నారు. అనంతరం రాయపొల్ యంపిడిఓ కార్యాలయంలో ఎపిఒ రవి కి వినతిపత్రం సమర్పించి పనులు కల్పించాలని,ె ఎండింగ్ వెతనాలు చెల్లించాలని రాయపొల్ మండల కేంద్రములో గుర్రపుకుంటలో పనిచేసిన, మున్నవిఘేశ్వర, జాంబవంతుడు గ్రూపులకు చెందిన కూలీలు జూన్ లో పనిచేసిన కాని ఇంతవరకు వేతనాలు అందటంలేదన్నారు. కొత్తపల్లి గ్రామానికి చెందిన గంగా గ్రూపుకు మిగిత గ్రూపులకు కుడా వేతనాలు చేసి నాలుగు నెలలు గడుస్తున్న ఇంతవరకు వేతనాలు అందకపొవడం దారుణమన్నారు. ఈ విధంగా పనులు చేసి నెలలు గడుస్తున్న ఉపాధి పనులకు రావడానికి కూలీలు విముఖత వ్యక్తం చేయడానకి పరొక్షంగా ప్రభుత్వాలే కారణమవుతున్నాయన్నారు. పనికిపొతున్న ఉపాధి కూలీలకు ఎన్.ఎమ్.ఎమ్.ఎస్ ద్వారా తీవ్రమైన ఇబ్బందులు ఎదర్కొంటున్నారు. ఉపాధి కూలీలకు వెంటనే వేతనాలు చెల్లించి కూలీలకు సహకరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డి బిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఏగొండ స్వామి, డి బిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

ఆరు కిలోల బియ్యం అందించాలి

నవతెలంగాణ-నంగునూరు

ప్రజా పంపిణీలో ఆరు కిలోలు ఉన్న రేషన్ కోటాను తగ్గించి ఐదు కిలోల ఇస్తామనడం బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న మరో మోసమని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల అధ్యక్షులు కందికట్ల రాజు మాదిగ తీవ్రంగా ఖండించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఐదు కిలోలు కాకుండా యధావిధిగా 6 కిలోలు ఇచ్చి తన ఉన్నతిని కాపాడుకోవాల్సిందిగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నుంచి డిమాండ్ చేశారు. 6 కిలోలు ఉన్న బియ్యం ఇంకా పెంచే ప్రయత్నం చేయాలి కానీ దాన్ని తగ్గించే ఐదు కిలోలకు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వమే ఈ నిర్ణయాన్ని వెంటనే వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేదంటే మందకష్ణ మాదిగ నాయకత్వంలో ఉద్యమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు ఆరేపల్లి కనకయ్య,మండల నాయకులు బంగారు నరసింహులు దేవులపల్లి భూమయ్య, సిద్దయ్య, దేవులపల్లి రాజమౌళి, దేవులపల్లి నర్సింగారావు పాల్గొన్నారు.

డబుల్ ఇండ్ల మంజూరులో అలసత్వం

నవతెలంగాణ-కోహెడ

కోహెడ మండలానికి డబుల్‌బెడ్‌రూం ఇండ్ల మంజూరిలో అలసత్వం వహిస్తున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని ఆరెపల్లి గ్రామానికి మాత్రమే దళితబంధు ఇచ్చి మిగతా గ్రామాలపై ఎలాంటి స్పందన లేదన్నారు. మిగిలిన 26 గ్రామాలలో సైతం దళితబంధు పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. డబుల్‌బెడ్ రూం ఇండ్ల మంజూరిలో మండలానికి ఒక్కటి కూడ రాలేదని దీనిపై సంబంధిత బీఆర్ఎస్ నాయకులు స్పందించాలన్నారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. జిల్లా కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ల శ్రీనివాస్, బిజెవైఎం మండల అధ్యక్షులు కంది సత్యనారాయణ రెడ్డి, ఎడమల రాజు, నాయకులు ముంజ సాగర్, చిగురు సంజీవరెడ్డి, ముంజ శివసాయిగౌడ్, ఉత్తునూరి శ్రీకాంత్, ఎడమల రమణారెడ్డి ఉన్నారు.

జాబ్ కార్డుకు ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

నవ తెలంగాణ-రాయపోల్

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసే కూలీలందరూ తమ జాబు కార్డులకు ఆధార్ నెంబర్ అనుసంధానం చేసుకోవాలని రాయపోల్ ఇంచార్జ్ ఏపీవో రవి అన్నారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం(ఎన్.ఎం.ఎం.ఎస్) యాప్ ద్వారా ఉదయం, మధ్యాహ్నం రెండుసార్లు ఫీల్డ్ అసిస్టెంట్ మొబైల్ ద్వారా హాజరు పంపితేనే కూలీలకు మండలంలో పేమెంట్ జనరేట్ చేయబడుతుందన్నారు. ఈ సంవత్సరం జనవరి 1 తేదీ నుండి పనిచేస్తున్న కూలీలందరికీ వర్తిస్తుందన్నారు. ఉదయం 6:00 గంటల నుండి 11:00 గంటల వరకు, మధ్యాహ్నం 2:00 గంటల తర్వాత ప్రతిరోజు కూలీల హాజరు వెయ్యాలన్నారు.2 ఫోటోలు ద్వారా హాజరు ఆన్లైన్లో నమోదు అయితేనే ఆరోజు కూలీకి డబ్బులు వస్తాయన్నారు. పనిచేసిన ప్రతిరోజు రెండు ఫోటోలు తప్పనిసరిగా నమోదు చేయాలని, వ్యక్తిగత అత్యవసర పనులకు మాత్రం మినహాయింపు కలదన్నారు.

17వ వార్డుకు ఒక్క రూపాయి ఇవ్వకుండా మంత్రి చిన్నచూపు

నవ తెలంగాణ-సిద్దిపేట

మా వార్డులో ఒక్క రూపాయి అభివృద్ధి పని జరగలేదు. మేం ప్రతిపక్ష మని మంత్రి హరీశ్‌రావు చిన్న చూపు చూస్తున్నారని 17 వార్డు కౌన్సిలర్ రాధ వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆమె మాట్లాడుతూ తమ వార్డ్ కు అభివద్ధి నిధులను కేటాయించాలని కోరుతూ మున్సిపల్ ఛైర్ పర్సన్ మంజుల రాజనర్సుకు వినతిపత్రం అందించామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి నిధులు ఇస్తలేరు, అభివద్ధికి అడ్డుపడుతున్నారని, మరి మీ సొంత నియోజకవర్గం సిద్దిపేటలో మీరు చేస్తున్నది ఏంటి అని ప్రశ్నించారు. యాదవ సంఘం భవన నిర్మాణం మున్సిపల్ ఎన్నికలకు ముందు హామీ ఇవ్వడం జరిగినదని, 400 సంవత్సరాల చరిత్ర కలిగిన శరభేశ్వర ఆలయ అభివద్ధికి శంకుస్థాపన చేసి ఇప్పటికి ఆరు నెలలు గడిచిన పనులు ప్రారంభించడం లేదని, వార్డులో సిసి రోడ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నరని, శ్రీరామ కుంట స్మశానవాటికకు బీటి రోడ్డు నిర్మాణం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అమత్ పథకం కింద 100 కోట్లు సిద్దిపేటకు కేటాయించారని గుర్తు చేశారు. తమ వార్డ్ అభివద్ధి జరగకుంటే మున్సిపల్ ఆఫీస్ ముందు ధర్నాకు దిగుతామని అన్నారు.

పద్మశాలీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు

నవతెలంగాణ-నంగునూరు

పద్మశాలీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి ఆరోపించారు. సోమవారం నంగునూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. పద్మశాలీలను రాజకీయంగా, ఆర్థికంగా చేసిన మేలేందో చెప్పాలని ప్రశ్నించారు. ప్రభుత్వం అందించాల్సిన సంక్షేమ పథకాలు ఏమిచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. చేనేత పించన్ ఇచ్చినట్టే ఇచ్చి ఎక్కడికక్కడ ఆపిన ప్రభుత్వం మీదికాదానని, ఒక్క ఇంటికి ఒక్కటే పింఛన్ అనే దొంగ నిబంధనలు పెట్టింది మీరు కాదానని ప్రశ్నించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో పార దర్శకత పాటించని ప్రభుత్వ మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబానికీ, బీఆర్ఎస్ నాయకులకు, ప్రభుత్వ ఉద్యోగులకు రైతు బంధు పథకానికి అర్హులైనప్పుడు నిరుపేద చేనేత కార్మికులు, కూలీలు, 65 సంవత్సరాలు నిండిన పేదలు అర్హులు కాదానంటూ అగ్రహారం వ్యక్తం చేశారు.

ఆదర్శలో మధ్యాహ్న భోజనం పరిశీలన

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రానికి అనుబంధ గ్రామమైన ఎల్లంపల్లిలోని ఆదర్శ విద్యాలయాన్ని సోమవారం ఎంపీడీఓ రాము సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం వంట గది నిర్మాణానికి స్థల పరిశీలన చేసి విద్యాలయంలోని మూత్రశాలల పరిస్థితులను పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి ప్రణీత్ రెడ్డి, ఇంచార్జ్ ప్రధానాచార్యుడు బాలయ్య, ఆదర్శ విద్యాలయ ఛైర్మన్ కనగండ్ల తిరుపతి, బీఆర్ఎస్ నాయకుడు లక్ష్మన్ తదితరులన్నారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

నవతెలంగాణ-నంగునూరు

శుభ కార్యాలయాల సందర్భంగా సేవా కార్యక్రమాలు చేయడం అభినందించదగ్గ విషయమని మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి అన్నారు. సోమవారం నంగునూరు మండలంలోని అక్కెనపెల్లి తెలంగాణ మోడల్ స్కూల్ లో చదివే బాలికలకు నీటిపారుదల శాఖ విశ్రాంత సహాయ కార్యనిర్వాహక ఇంజనీర్ వీరభద్రయ్య ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. వీరభద్రయ్య ముని మనుమడు విహార్ పుట్టినరోజు సందర్భంగా ఈ వేడుకలు నిర్వహించారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బద్దిపడగ కష్ణారెడ్డి, ఎంపీటీసీ బెదురు తిరుపతి, ప్రిన్సిపాల్ సైదిరెడ్డి, ఎస్ఓ. పద్మ, జీసీడీవో ముక్తేశ్వరి, అధ్యాపకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రక్షణ కంచెలు ఏర్పాటు చేయరూ?

నవతెలంగాణ-దుబ్బాక

జనావాసాల మధ్యలోనున్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు రక్షణ కంచెలు లేక ప్రమాదకరంగా మారాయి. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహ కూడలికి దగ్గర 15వ వార్డులో, 19 వ వార్డు గాంధీ విగ్రహ కూడలి దగ్గర ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకర స్థితిలో రక్షణ లేకుండా ఉన్నాయి.రక్షణ కంచె లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం వస్తుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదాలు జరక్కముందే అధికారులు స్పందించి రక్షణ కంచెలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

అభివృద్ధి పనుల్లో వివక్షత చూపడం సరికాదు

నవ తెలంగాణ-మిరుదొడ్డి

అభివృద్ధి పనుల్లో ప్రజా ప్రతినిధులపై వివక్ష చూపడం సరైంది కాదని ప్రజా ప్రతినిధులు సహాయ నిరాకరణ దిగారు. ఒకే గ్రామానికి నిధులు కేటాయించి మిగతా ప్రజా ప్రతినిధులపై వివక్ష చూపడం పట్ల సోమవారం మిరుదొడ్డి ఉమ్మడి మండలానికి చెందిన సర్పంచులు, ఎంపీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అభివద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయిస్తున్నా... ఒకే గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మిగతా గ్రామాలకు నిధులు రాకపోవడంతో సర్పంచులు ఎంపీటీసీలు మూకుమ్మడిగా సహాయ నిరాకరణ చేపట్టారు. అభివృద్ధి కార్యక్రమాల్లో నేటి నుండి పాల్గొనమని తేల్చి చెప్పారు. ప్రజా ప్రతినిధులపై వివక్ష చూపకుండా అభివద్ధి పనులకు నిధులు కేటాయిస్తేనే పార్టీలో కొనసాగుతామని లేదంటే మూకుమ్మడిగా పార్టీకి రాజీనామా చేస్తామని తేల్చి చెప్పారు. ఒకే గ్రామానికి నిధులు కేటాయించి వివక్ష చూపుతున్నారని అధిష్టానం దష్టికి తీసుకువెళ్లిన ఎవరు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వెంటనే పార్టీ అధిష్టానం స్పందించి హామీ ఇస్తే పార్టీలో కొనసాగేది లేదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు బాల్ రాజు, సర్పంచులు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, బాల్ నరసింహులు, ఎంపీటీసీలు శ్రీనివాస్, సుతారి నర్సింలు, లలిత, పలువురు పాల్గొన్నారు.